Reg. No. 1118.
315609
Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.
Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 1-10-42 * No. 169

ఇండియాలో రాష్ట్రగవర్నర్లపాలనకు పునర్జీవము

క్రిప్స్ సూచనలు

(*)

మార్చుటకు వీలులేదు

కామన్సుసభలో అమెరీ ప్రకటన

లండన్, సెప్టెంబర్ 30:—

బ్రిటిషు ప్రభుత్వమువారి సూచనలను భారత దేశమునందలి ముఖ్య పార్టీలవారు నిరాకరించియుండుటచే, భారత సమస్యాం పరిష్కారమునకు దోహద మొసంగుటకు గాను, సదరు సూచనలను మార్చునిమయమై బ్రిటిషుప్రభుత్వము వారాలోచింపసిద్ధముగా నున్నారాయని నేడు కామన్సు సభలో లేబర్ పార్టి సభ్యుడగు రయిలీగారు ఎమెరీ గారి నడిగిరి.

ఎమెరీప్రత్యుత్తరము

వ్రాతపూర్వకముగా ఎమెరీగారు క్రింది ప్రత్యుత్తర మొసంగిరి:—

భారతసమస్యాపరిష్కారమునకు తోడ్పడుటకు బ్రిటిషు ప్రభుత్వమువా రత్యంతేచ్ఛ వాంఛించుచున్నారు. కాని, భారతీయులలో భారతీయులకు తగినంత ఐకమత్యము లేనికారణమున, తమసూచనలను మార్చుట వలన, వాంఛితార్థసిద్ధి కలుగదని బ్రిటిషు ప్రభుత్వమువారు తలచుచున్నారు. భారతీయులలో ఐకమత్యము లేకపోవుట యే డంబడికకు నిజమైన ప్రతిబంధకము.

భారతదేశఆహారసమస్య

భారతదేశ ఆహార సమస్య విషయమై సభ్యుడు ప్రశ్నింపగా ఎమెరీగారిక్రింది ప్రత్యుత్తర మొసంగిరి:—

చక్కెర సరఫరాపై కంట్రోలున్నను, ఆహారపదార్థములను 'రేషను' చేయు సూచనను అనగా కొలతప్రకారమిచ్చు సూచనను భారత ప్రభుత్వముగాని, రాష్ట్రీయప్రభుత్వములుగాని చేసియుండలేదు. బియ్యపు కొరత స్థానికముగాని, సామాన్యముకాదు. బియ్యము కొరత విశేషముగూడ కాదు. రవాణా యిబ్బందులవల్లను ప్రజలు బియ్యమును దాచుకొనుటవలన బియ్యపుకొరత కనబడుచున్నదిగాని, నిజముగా బియ్యము తక్కువగా లేదు. ఆహార పదార్థములను సప్లయిచేయు సమస్యను నిరంతరముగాను, చాల జాగ్రత్తగాను విచారించుచున్నాము. కాని ఈ దేశములో ఆహారము రేషను చేయుటకును భారతదేశములో రేషను చేయుటకును చాలా భేదముండగలదు.

బర్మా పునరాక్రమణ పునర్నిర్మాణము

యుద్ధ మంత్రివర్గంతో బర్మాగవర్నరు సంప్రదింపులు

ఢిల్లీ, సెప్టెంబరు 30:—

బర్మా గవర్నరు సర్ రెగినాల్డు డార్బ్యను స్మితుగారిటీవల లండనునకు వెళ్లి బర్మా భావి స్థితిని గురించి బ్రిటను యుద్ధమంత్రివర్గం వారితో మాట్లాడారు. బర్మా గవర్నరు నేడు రేడియోద్వారా క్రింద సందేశము ప్రకటించిరి:—

"బర్మా పునర్నిర్మాణమునుగురించి బ్రిటను యుద్ధ మంత్రివర్గం వారు ఆలోచించారు. ఇప్పుడు బర్మా దొరతనంవారు వివరములను సిద్ధపరుస్తున్నారు. జపానువారిని బర్మానుంచి తరిమి వేయుటకున్ను బర్మా పునర్నిర్మాణమును జరిపి బర్మా ప్రజలకు సౌభ్యమును కలిగించుటకున్ను బర్మాదొరతనంవారున్ను జైనికాధికారులున్ను స్థానములను సిద్ధపరుస్తున్నారు." (అ. ప్రె.)

ఢిల్లీ, సెప్టెంబరు 30:—

కొరతనంవారి రీలాసు ప్రకటించిరి.—

ఇండియానుంచి రష్యాకున్ను రష్యాను ఇండియాకున్ను ప్రయోజనకరమైన వార్తలు జరుగుటకు ఒక భ్రష్టు యేర్పరచబడెను. ఇండియానుంచి రష్యాకు పంపబడే తంతివార్తలలో ఒకమాటకు చార్జీ తొమ్మిదణాలు. (అ. ప్రె.)



వైజాగ్లు డోనియనులకు సోలే ఏజంట్లు
వైజాగ్ ట్రేడింగ్ యేజన్సీస్, 61, తేలుస్ట్రీట్, సికింద్రాబాద్.

రష్యాలో పరిశ్రమలను ఏర్పరచుచున్నాము

నాజీపార్టీసభలో హిట్లరుప్రసంగం

చలికాలం గడచునను నమ్మకం

బర్లిను, సెప్టెంబరు 30:—

హిట్లరు బర్లిను లో నాజిపార్టీ నవవిశేషములో ఉపన్యసించుచు ఇట్లు చెప్పెను:—

"మీ సభలో ఉపన్యసించి ఏడాదియైనది. తరుచు ఉపన్యసించజాలక పోయినందుకు విచారముగా నున్నది. కాని నేను చెప్పవలసిన దంతయు మన సైనికులు యుద్ధరంగములలో చేసి చూపుచున్నారు.

రష్యాలో విజయములు

ఫ్రాన్సుకోస్తాలో డీపేలో 9గంటలసేపు తాము పోరాడగలిగినందుకు బ్రిటిషువారాయొప్పకొనుచు, రష్యాలో మనము కొలదిమాసములలో డాన్ నదిని దాటి వాల్గానదీ తీరమునన్నస్టాలిన్గ్రాడును ఆటకాయించుచు చూరగొనిన బ్రహ్మాండమైనవిజయములను చులకన చేయుచున్నారు. రష్యాతరుగల ఇనుములో 60 వ వంతు లభించు ప్రదేశము మనకు వశమైనది. కాకసస పెట్రోలుగనులుగూడ మనకు స్వాధీనమైనను కూడ బ్రిటిషువారు మూతి విరుచుచునేయుందురు.

బ్రిటిషు ప్రగల్భములు

యుద్ధములో తనకనుకూలముగా దశ తిరిగినట్లును, యూరోపు పశ్చిమభాగము పై దండెత్తి మనకు రెండవ రంగము తాను కల్పించునట్లును, బ్రిటను మాటిమాటికి చెబుచుండెను. మన మాటలను లక్ష్యపెట్టక నిర్భయముగా రష్యాలో యుద్ధముసాగించి ఫలితముగాంచితిమి. కాని బ్రిటను యూరోపుపై దండెత్తినదో నిరోధించుటకు లగిన చర్యలు తీసికొనకపోలేదు.

చలికాలం

గత వత్సరము చలికాలంలో మన సేనలు ప్రజలు సంతుకాపండ భగవంతుడు రక్షించెను. ఈతేప చలికాలము యిదివరకు కన్న కష్టముగానుండునని అనుకొనను. వెనుకటి చలికాలములో మనము ఓడికగా సైనికబలమును వృద్ధిచేసికొంటిమి. తత్కార్య ఫలితమే యిప్పుడు రష్యాలో మనకు చేకూరినవిజయము.

జర్మను యుద్ధతంత్రము

మూడేళ్లగా మనము చేసిన యుద్ధము నాకు సంతృప్తి కలిగించినది. గతవర్షము మనము కొన్ని ముఖ్యస్థానములను నష్టపరిచితిమి. అవి యేవనగా ముఖ్యమైన స్థలములను ప్రాణము లార్జించైనను రక్షించుట, ఇతర స్థలములలో శత్రువు అలసిపోవువరకు ముందుకు రానిచ్చుట, శత్రువుపై దాడి జరపవలసిన సందర్భములో జంకకుండ అట్లు చేయుట. ఈ యుద్ధంలో ధనిక ప్రభుత్వములగల బ్రిటను అమెరికాలతో సోషలిస్టు రష్యా కలియకుండ రష్యాను విధ్వంస మొనరించుట మన ముఖ్యాశయమై యుండెను.

రష్యాలో జర్మనుఫాక్టరీల నిర్మాణము

కర్చ్ సెబాస్టపూలు విజయముల ఫలితముగా నల్లసముద్రములో మన ఆధిపత్యమును నెలకొల్పితిమి. తర్వాత డాన్ నదిదగ్గర పడవయాత్ర ప్రారంభించితిమి. ఇచ్చట భార్కోవ్ పుర్వద్ద మొదట రష్యను లే యుద్ధము ప్రారంభించిరికాని వారిని వెనకకు నెట్టి మన ము పురోగమనం సాగించితిమి. గోగుమపండు ప్రదేశమును, బొగ్గుహేరాశంగా దొరుకుప్రదేశమును పెట్రోలుదొరుకు ప్రదేశమును పట్టుకొనుట మన ఉద్దేశ్యము. ఈపనులు నెరవేర్చి వాల్గా మీదనున్న స్టాలిన్గ్రాడుపైదండెత్తితిమి. స్టాలిన్గ్రాడు తప్పక పట్టుకొనగలము. జయించిన ప్రదేశంలో వేలకొలది ఫ్యాక్టరీలను పునర్నిర్మించి పనిచేయించుచున్నాము. బొగ్గనులను బాగుచేసి బొగ్గు తీయుచున్నాము. త్వరలో జర్మనులపెట్టబడితో కొత్తఫ్యాక్టరీలను ఇచ్చట నిర్మించగలము.

కొన్ని జిల్లాలలో రష్యనులు మాకు యుద్ధములో తోడ్పడుచున్నారు.

ఇటలీ జర్మనీల ఏకీభావము

ఇటలీ జర్మనీల స్నేహమును చెడగొట్టవలయుటకు కేవలము నిష్ఫలమను.

జపాను ఉద్ధతి

జపాను యుద్ధంలో ప్రవేశించి హాంకాంగు సింగపూరు జావా సుమత్రాలను వశపరచుకొన్నది. కొప్పనాకాయుద్ధములలో విజయమందినది. గౌరవమును నిలుపుకొనదలచిన దేశములన్నియు మనతోకలసి పోరుచున్నవి.

జలాంతర్గాములు

మన జలాంతర్గాములు ముంచు నావల యుద్ధనావల సంఖ్య ప్రతినెల హెచ్చుచున్నదిగాని తగ్గుటలేదు. మన జలాంతర్గాముల నసేకమును తాము నాశనము చేసినట్లు బ్రిటిషువారు గ్రహపడుచున్నారు.

క్రొత్త ఆయుధము లనేకము కలవు

క్రొత్త రకపుసాధనములను రహస్యాస్త్రములు కనిపెట్టినట్లు బ్రిటను అమెరికాలు చెప్పెను కాని మనవారును క్రొత్త ఆయుధముల నసేకమును కనిపెట్టిరి.

విమానదాడులకు బదులు చెప్పెదము

బ్రిటను మనదేశముపై బాంబులవర్షము కురిపించుచు ఇంకను జోరుగా బాంబులు వేసెద నని బెదిరించుచున్నది. ఇందుకు మనము ప్రతీకారము గైకొను సమయము రాగలదు.

యూదులపై దెబ్బ

మన ఆర్యజాతిని నాశనముచేయు యూదుల సంకల్పము భగ్నమైనది. ఆ ఆశ ఎన్నడును సఫలముకానేరదు. ఎక్కడ నున్నను యూదులను ధ్వంసము చేసెదము.

సైనికులపట్ల కృతజ్ఞత

క్రూరశత్రువగు రష్యాతోపోరిన మన సైనికులకు ధన్యవాదములు. జర్మను ప్రజల ప్రతిష్ఠను జర్మను సైనికులు అతిశయింపచేయుచున్నట్లే జర్మను సైనికులకు కానలేని సహస్రజనులన్నిటిని జర్మను ప్రజలు తప్పకుండ పంపుచుండగలరు. ఎన్నటికిని చేవిడువరు. నేషనలిస్టు సోషలిస్టు ప్రభుత్వము కింద జర్మను జాతి యావత్తు ఏకమైనది. 1918 లో వలె పొరులు జర్మను సేనను జారవిడువ రని నిశ్చయముగా చెప్పుచున్నాను.

యుద్ధప్రయత్నముల కర్థసహకరులువా రందరిని మనకాపాడుండ దుదముట్టింతుము. దేశద్రోహులు యుద్ధములో ప్రాణము లర్పించుచుండగా దేశములో ఇటువంటి పేరుపడుకులను బ్రతుకనిచ్చుట అనునీతము.

సైనికుల కుటుంబములకు తగిన జీవితసరుకాయములు చేసితిని.

ఎంతకాలము యుద్ధము జరగినను నేపన లిస్టు సోషలిస్టు జర్మనీ లాంగను. పట్టుదలతో విజయము సాధించితీరును."

రోమెలుగారికి స్వాగతం

స్వదేశానికి తోమెలుగారిని హిట్లరు కరస్పర్శన మొనర్చినప్పుడు కరతాళధ్వనులు మిన్నుముట్టెను.

హిట్లరుతో పాటు హిమ్లరుగారు గూడ వచ్చిరి.

హిట్లరును ముందు గోబెల్సుగా తపస్య సంచుమ జాజి నాయకులలో లక్ష్యములు లేవనిరి. ఎవ్వరికిని ప్రచారకరమగు జబ్బు చెయ్యలేవనిరి. ఎవ్వరిని హిట్లరు అవమానించ లేవనిరి. ధైర్యము కోల్పోనరాదని ప్రజలను హెచ్చరించిరి.

యుద్ధానంతరం 12 నెలలవరకు అమలులో నుంచు ఉద్దేశము

పార్లమెంటుసభలో భారత ప్రభుత్వశాసనసవరణబిల్లు

లండను, సెప్టెంబరు 30:—

ఇండియా, బర్మా (టెంపొరరీ అండ్ మినలేనియస్) బిల్లు నేడు కామన్సుసభలో ప్రతిపాదింపబడెను. సభవారు ప్రథమప్రతిపాదన నామోదించిరి.

రాష్ట్రీయ మంత్రివర్గముల రాజీనామా యనంతరము, 1939 సంవత్సరంలో గైకొనబడి యుండిన తాత్కాలికాధికారములను యుద్ధానంతర మొక సంవత్సరము వరకు అమలులోనుంచుట బిల్లుయొక్క ఉద్దేశ్యమై యున్నట్లు తెలుపబడెను. ప్రస్తుతాధికారములు రాబోవు మాసమున అంతము కానుండుటచే ఈ బిల్లుద్వారా ప్రభుత్వమువారు మరికొంతకాలము అధికారములు గైకొనుచున్నారు.

రెండవ రీడింగులో చర్చ జరుగును

త్వరలో బిల్లుయొక్క రెండవరీడింగు నందు భారతదేశమునందలి పరివర్తనల విషయమై సమగ్రచర్చ జరుగునని రాయిటరు రాజకీయవిలేఖరి తెలుపుచున్నాడు.

ఉద్దేశ్యముల వివరణ

7 కాంగ్రెసు రాష్ట్రీయుల యందలి ప్రస్తుత తాత్కాలిక యేర్పాటులను యుద్ధానంతరము 12 నెలల వరకు అమలులో నుంచుట ఈ బిల్లు ఉద్దేశ్యము. ఈ తాత్కాలిక యేర్పాటు లెట్లు పనిచేయుచున్నది పార్లమెంటువా రప్పుడప్పుడు సింహావలోకనము గావించుచుందురు.

అపీలు అధికారము రద్దు

మరియు, ఎమర్జెన్సీ కోర్టులు (సాధారణ కోర్టులు కాదు) యెవ్వనికైనను మరణదండన విధించి, ఈ మరణ దండనము హైకోర్టు వారిచేగాని, హైకోర్టు న్యాయమూర్తిచే గాని ఖాయము చేయబడినప్పుడు, ఆతడు ప్రివీ కౌన్సిలుకు అపీలు చేసికొను అధికారము తాత్కాలికముగా రద్దుచేయబడినది.

ప్రభుత్వముక్రింద ఉద్యోగము స్వీకరించుటవల్ల, భారత శాసనసభ్యుల సభ్యత్వం రద్దుకాదని కేంద్రశాసనసభవారు ప్రకటింపవచ్చునని బిల్లునందలి మరియొక్కాంశ తెలుపుచున్నది. ఇట్టి అధికారము లేకపోవుటవల్ల యుద్ధసమయమున శాసనసభ్యులను ఇండియా ప్రభుత్వంవారు ఉద్యోగములలో నియమించుటకు ప్రతిబంధకము కలుగుచున్నది.

బర్మావిషయమై ఏర్పాట్లు

బర్మా ప్రభుత్వమును భారతదేశములో స్థాపించుటవల్ల అవసరమైన కొన్ని యుద్ధసమయ యేర్పాటులుగూడ బిల్లులో కలవు.

చైనాయుద్ధం:

పూయీ జపాను వశమైనది

చుంకింగు వైమానదాడి

చుంకింగు, సెప్టెంబరు 30:—

చికియాంగు పరగణా ముఖ్యపట్టణమైన కిన్వాకు వాయవ్యంగా 23 మైళ్లదూరంలో ఉన్న పూయీ అను పట్టణమును తిరిగి జపానుసేనలు పట్టుకొనెను. అచటకు కొత్త జపానుసేనలు ఇబ్బడల వచ్చెను. అంతకు మించి జపానుసేనలు ముందుకు రాకుండా చైనాసేనలు ఎదిరించి నిరోధించుచున్నవి.

పూయీనద్దనున్న పాంటాంబియోలోను కింకావాకు వైరృతిగా నున్న షిమెనుపట్టను పోరాటం జరుగుచున్నది.

చుంకింగులో విమానదాడి హెచ్చరిక

చుంకింగు నగరంలో నిన్న నొకవిమాన దాడి హెచ్చరిక జరిగెను. చుంకింగు నగరం సెస్వానుపరగణాలో ఉన్నది. సెస్వాను పరగణాకు హుంపేపరగణాకు మధ్యనున్న సరిహద్దునుదాటి ఒక జపాను విమానము సాయంకాలము వచ్చెను. చుంకింగు నగరమునకు తూర్పుగా 15 మైళ్లదూరంలోకి వచ్చి తిరిగి వెళ్లిపోయెను. బాంబులేమియు వేయలేదు.

యూనాను పరగణాలో జపానుసేన

చైనాదైనికాధికారి యిట్లు చెప్పెను:—

చైనా దక్షిణభాగంలో ఉన్న యూనాను పరగణాలో ఒక డివిజను జపానుసేన చేర్చబడినది. ఈజపానుసేన (1) లుంగులింగు (2) పెనుడంగు (3) హువాపులంగు అను ప్రదేశాలలో ఉన్నది. సాల్వీనునదికి పడమరగా నున్న జపానుసేన పెద్దదికాదు. ఆ సేనవల్ల యూనాను పరగణాకు ఎక్కువ భయమేమీ లేదు. చికియాంగు పరగణాలోని కిన్వాకు దక్షిణంగా 42 మైళ్ల దూరంలో ఉన్న పూయీ పట్టణమును గురువారంనాడు జపాను సేనలు తిరిగి పట్టుకొనెను. కిన్వాకు వాయవ్యంగా పోరాటమింకను జరుగుచున్నది.

బర్మావై బ్రిటిషు విమానదాడి

ఢిల్లీ, సెప్టెంబరు 30:—

బ్రిటిషువారి బాంబు విమానాలు బర్మా మీదకు దాడిసలిపి మాండలేమీదబాంబులు వేసెను. అచటి రైలుస్టేషనులోని బంట్లు భవనములు ధ్వంసమైనవి. నెల్లనవిమానములు క్షేమంగా మరలివచ్చెను.

వెనుజులాకు బ్రిటిషువా రిచ్చినదీవి

జనాభా ఒక్కమనిషి మాత్రం

కొర్కాసు, సెప్టెంబరు 30:—

మధ్య అమెరికాకు దగ్గరనున్న పాటోకా దీవి బ్రిటిషువారిది. ఆదీవిని మధ్యఅమెరికాలోని వెనిజులాప్రభుత్వానికి బ్రిటిషువారిచ్చిరి. వెనిజులాప్రభుత్వం దానిని నేడు ఆక్రమించుకొనెను.

ట్రినిడాడు సమీపంలో ప్యారిసు అఖాతంలో ఈదీవి కలదు. ఈ దీవి జనాభా ఒక్కమనిషి మాత్రమే.

మహాత్ముని వర్ధంతి-కరాచీ కార్పొరేషను తీర్మానం

కరాచీ, సెప్టెంబర్ 29:—

నేడు సాయంకాలమిక్కడ కరాచీ కార్పొరేషను సభ జరిగింది. అక్టోబరునెల 2 వ తేదీ శుక్రవారము మహాత్ముని వర్ధంతి దినము గనుక ఆనాడు కార్పొరేషను కార్యాలయములు పాఠశాలలు మొదలైన వాటి నన్నిటిని మూసివేయవలెను తీర్మానము సభలో ఆమోదించబడెను. కార్పొరేషనులో పనిచేస్తున్న కార్మికుల కందరికీ ఆనాడు సెలవిచ్చుటకుకూడా సభవారు అంగీకరించారు. ఆనాడు జరుగవలసిన కార్పొరేషను సమావేశం కూడ వాయిదా వేయబడినది.

డిటీదాడిలో బ్రిటిష్‌నష్టం

చర్చిలుగారి ప్రకటన

లండను, సెప్టెంబరు 30:—

ఫ్రెంచికోస్తాలోని డిటిమీదకు ఇటీవల బ్రిటిషువారి దాడి జరిగెను. ఒక దినమంతయు అక్కడ పోరాడివచ్చెను.

ఈ డిటి దాడిలో పంపబడిన సేనలో సగంమంది నాశనమైన దని నేడు బ్రిటిష్ ప్రధాని చర్చిలు కామన్సుసభలో చెప్పెను. లెక్కనివరములను చెప్పజాలనని. అచట పంపబడిన బ్రిటిష్ టాంకులు పీఠులలో నిర్మింపబడిన కొన్ని అడ్డుగోడల వల్ల అటాంకులు ముందుకు పోజాలకపోయెను. ఈ టాంకులపేరు చర్చిలు టాంకులు ఈ టాంకులశక్తిని యీదేశంలో తిరిగిపరీక్షించుచున్నాము. బ్రిటిష్‌విమానాలు మాత్రము బ్రిటిషుసైన్యానికి యీ దాడిలో తోడ్పడెను.

పూనా, సెప్టెంబరు 30:—

నేడు మధ్యాహ్నము పూనాలో కేసరి పత్రిక సంపాదకుడు జి. ఎస్. కరందీకరుగారి అధ్యక్షత కింద పూనా పత్రికలవారి సభ జరిగింది.

"భారత పత్రికలస్థానము, గౌరవము, యేకీభావము, ప్రత్యేక స్వాతంత్ర్య వ్యక్తిత్వము వీటిని కాపాడుటకు బొంబాయిలో జరగనున్న భారతపత్రికల సభవారు తీసిన యేర్పాటులను చేయవలెను. ఈయేర్పాటుల నన్నిటిని యీసభవారు పూర్తిగా సమర్థిస్తారు"అనే తీర్మానము సభలో ఆమోదించబడెను.

నాయకులను వదలవలెను

(*)

జాతీయ ప్రభుత్వం ఏర్పరచవలెను

బొంబాయి వర్తకసంఘం తీర్మానం

బొంబాయి, సెప్టెంబరు 30:—

ఈవారాల మధ్యాహ్నము బొంబాయిలో బొంబాయి యిండియనుమర్చెంట్సు ఛేంబరు వారి యావత్సభ్య సమావేశం అధ్యక్షుడైన జే. సి. సెటల్వాడుగారి ఆధిపత్యముకింద జరిగింది. వర్తకులు చాలామంది సభకు వచ్చారు.

అధ్యక్షుని ప్రసంగం

అధ్యక్షుడు సభను ప్రారంభించుచు ఇట్లు చెప్పిరి:—

"దేశంలో కలిగిన అవస్థంభనమును తొలగించుటకు వెంటనే తగినయేర్పాటులు జరుగనియెడల స్థితిగతులింకా చాలా చెడిపోతాయి. ప్రజల సామాన్యజీవితము జరుగుటకు కూడా వీలులేకుండా పోతుంది. ఈ వర్తక సంఘం సభ్యులు వాణిజ్య వ్యాపారములను పరిశ్రమలను జరుపుతూ వున్నందున యిండియాదేశములో అన్ని రాష్ట్రాలలోను అన్ని పక్షముల వారితోను వీరికి సంబంధమున్నది. అందువల్ల జైనదిన కృత్యములు జరుగుటకు కూడా కలుగుతున్న యిబ్బందులను యీ సంఘంవారు బాగా తెలుసుకోగలిగి వున్నారు. స్థితిగతులు చాలా ప్రమాదకరముగా వున్నాయి.

తీర్మానము

సభలో ఈ రీతిగా వక తీర్మాన మామోదించబడెను.

"దేశంలో జరుగుతున్న వినాశకరములైన చర్యలను దౌర్జన్యమును యీ సభవారు పూర్తిగా నిరసిస్తున్నారు. ఇండియా బ్రిటను దేశముల మేలుకొరకు ప్రభుత్వాధికారమును వెంటనే భారతీయులకు వశపరచవలెనని ప్రజలందరున్ను యేకగ్రీవముగా కోరుతున్నా బ్రిటను దొరతనమువారు లెక్కచేయక పోయినందుకు మా కత్యధికమైన సంతాపము కలుగుతున్నది. ఈ నెల 10 వ తేదీని చర్చిలుగారు చేసిన వుపన్యాసములోని ధోరణికి యీ సభవారాగ్రహమును వెల్లడిస్తున్నారు. గాంధిమహాత్ముని, యితర నాయకులను వెంటనే వదలవలెను. కేంద్రమున నిజమైన ప్రాతినిధ్యము గల జాతీయ ప్రభుత్వము నేర్పరచవలెను."

ఇండియా గవర్నమెంటు

1963-65 సం॥ 3% ఋణము పునర్విక్రయము

1963 - వ సంవత్సరమునకు ముందుకాకుండగను 1965 - వ సంవత్సరముకన్న ఆలస్యముకాకుండగను తీర్చబడును.

రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా తాలూకు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, కాన్పూరు ఆఫీసులలో 1942 అక్టోబరు 3-వ తేదీనుండి నగదుకు దొరకును. దరఖాస్తులు షెడ్యూల్డు బ్యాంకుల ద్వారాగాని రికగ్నైజ్డు బ్రోకరులద్వారా గాని మాత్రమే తీసికొనబడును.

విక్రయపు రేటు గడించినవడ్డీ మినహా, 100-కి రు. 95/-(నామినల్).

జారీచేసెడి ఋణము మొత్తము రు. 15 కోట్లు (నామినల్) చందాలు రు. 15 కోట్లకు దరఖాస్తులు చేరినవెంటనే లిస్టు మూయబడును. ఎటులైనను 1942 అక్టోబరు 15-వ తేదీన వ్యాపారము ముగించు సమయమునకు లిస్టు మూయబడును.

దరఖాస్తుఫారము కాపీలును, నోటిఫికేషను కాపీలను పైన తెల్పిన రిజర్వుబ్యాంకు ఆఫ్ యిండియా ఆఫీసులలో దొరకును.

ప్రకటనలు

"సింగర్, షాప్, వీలర్ & విల్సన్ కుట్టుమిషనుల సూచులు (ఇండియాలో తయారైనవి, పెట్టుకు నిలబడినవి) కావలసిన వాటు, స్యాంపిల్సు మరియు హోల్సేల్ ధర వివరములకు బాక్సు నెం. 1059 C/o Andhra Patrika అని వ్రాసిన బడయగలరు.

శ్రీ సీతారాఘవ ఆంజనేయ రైసు & గ్రౌండునట్ ఆయిల్ జిన్నింగుఫ్యాక్టరీ, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా.

పై మిల్లు అద్దె కంట్రాక్టు రెండు సంవత్సరములకు 5-10-42 తేదీ సాయంత్రం 4 గంటలకు పదరు మిల్లులో పాట పెట్టబడును. (1) 10-12 హార్సు పవరు గల పోర్టబుల్ స్టీము యింజన్ (2) శనగ కాయ డికార్టు షేటరు (3) రైసు మిల్లు సిస్టమును రెండు హల్లర్లు గలది (4) ఆండర్ సన్ యక్సుపెల్లరు (5) 4 జిన్ రాటములు న్నూ పై నాటికి సంబంధించిన యావత్తు బిల్డింగులు, కొట్టున్ను పాట పెట్టబడును. పాట మరతులు, ఇతర వివరములు ఏజెంట్ల వల్ల తెలుసుకొనవచ్చును.

జగ్గయ్యపేట, 29-9-42 | 1. పారేపల్లి సూర్యనారాయణ 2. వేదా సత్యనారాయణ ఏజెంట్లు.

నోటీసులు

పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరు తాలూకా నిడదవోలు గ్రామములో రిసర్వే నె 288-2 G 3 రులో 10 సెంట్లు స్థలము 1942 సం॥రం అక్టోబరునెల 26 తేదిని 3 ఘంటలకు నిడదవోలు స్టోరు షెడ్డువద్ద నిడదవోలు అసిస్టెంటు యింజనీరుగారిచే బహిరంగపు వేలములో విక్రయం చేయబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

మరా:— వేలములో పాల్గొనదలచిన వారు వేలముయొక్క మరతులు నిడదవోలు అసిస్టెంటు యింజనీయరుగారివల్ల తెలిసికొనవచ్చును.

ప॥గో॥ జి॥బో॥ ఆఫీసు, ఏలూరు 25-9-42 | (Sd)T.S. Rajamayya Special Officer.

శ్రీకాకుళం డి॥ ము॥ కోర్టులో S. C. 172/29, O. S. P. 157/42.
వాదిగారు:—శ్రీ బొబ్బిలి రాజావారు.
ప్రతివాదులు:— కందికుప్పల కృష్ణమూర్తి వగైరా.

6. నాగవరపు సూర్యనారాయణ, 12. వేదనభట్ల నర్సింహంభుక్త, 11. యల్లాపంతుల రాజేశ్వరమ్మ, 13. భయిరి రామమూర్తి, 16. సోమయాజుల సీతమ్మ, 27. కందికుప్పల వెంకటకుబ్రహ్మణ్యం, 28. యీ రామం, 29. యీ రామలింగం, 27 to 29 ప్రతి॥ మై॥ గా॥ తల్లి మహాలక్ష్మి, 37. దూసి పంకజేశం, 38 నాగవరపు సుబ్బారావు, 39. యీ సూర్యనారాయణగార్లకు.

ఈ నెంబరులో డిక్రీ దరిమిలాను కాలంచేసిన 4 ప్ర॥ నాగవరపు సీతన్నకు మీలో 38, 39 ప్రతివాదులను వారసులుగా చేర్పించమని కోరిన్ని యీ నెంబరు డిక్రీ అమలు నెరవేర్చే నిమిత్తమున్నూ వాదిగారు పిటిషన్లు దాఖలుచేసినారు. అందుకు మీకు యేమైనా ఆక్షేపణ లున్నయెడల వాయిదా తే 19-10-42 దీని స్వయంగాగాని ప్లీడరు ద్వారాగాని హాజరై కోర్టులో తెలియచేసుకోవలెను.

శ్రీకాకుళం, 24-9-42. | బుర్రా శంకరశాస్త్రి, వాదిగారితరపు ప్లీడరు.

జ్యోతిషము

5 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి నీళ్లు వేసి పంపిన దేవీమహిమచే ఫలితములను వ్రాసి మీ నీళ్లకవరు సహా పంపుటకు రు. 1-8-0. పండిత, నేమాని సోమేశశర్మ, శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, టెంపుల్ స్ట్రీట్, కాకినాడ.

గర్భ నివారణకు, దంపతి-కలహ, మని లేమి దా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా అవుటకు రు. 4-4-0. తాత్కాలికముగా 6 మాసములకు రు. 1-4-0. ప్రసవము, కులభేదమయిన ప్రసవము. 24 గం॥లలో పూర్తిప్రసవము. వెల రు. 2-5-0. కాంట్రాక్టుకూడ తీసికొనబడును. పూర్తివివరములకు కరపత్రమును చూడుడు. బాబులు యింగ్లీషులో వ్రాయుడు.

బహిష్టు

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri) Branch:70, CORNWALLIS ST., Calcutta.

పండిత మల్లంపల్లి భైరవ మూర్తి పంతులుగారి

ధన్వంతరి - వాత పిత్త శ్లేష్మ సిద్ధాంతము, హస్తపద్ధతిని మూత్రపరీక్ష, అనేక యోగ రత్నములు, ఈ మూడవముద్రణమున చేర్పడినవి. 1200 పుటల గ్రంథము. వెల రు. 5 (పోస్టేజి గాక).

మల్లంపల్లి సదాశివశర్మ, దక్షిణపుపీఠి, ఏలూరు.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ భాద్రపద బ॥ అష్టమి 1942 సం॥ అక్టోబరు 2 శుక్రవారం

పు॥ అ రా 2-57 ఆరు రా 11-48 వర్జ్యం ఉ 6-29 మొ 8-15 కు.

బ॥ నవమి అక్టోబరు 3 శనివారం

భ॥ న తె 5-0 పున రా 2 22 వర్జ్యం ప 1-5 మొ 2-51 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ అక్టోబరు 1 తేది గురువారము

భారత ప్రభుత్వ శాసన సవరణ

బ్రిటిషుప్రభుత్వమువారు, భారత రాజ్యాంగ ప్రతిష్టంభము నంత మొందించుటకు భారత ప్రభుత్వ శాసనమును సవరించుట యుద్ధసమయమున అసాధ్య మని చెప్పుచునే యిదివరకు పార్లమెంటులో తమ కవసరమైన సవరణల నెన్నిటినో చేసిరి. ఇప్పుడు మరికొన్ని ముఖ్యమగు సవరణల జేయుటకు పూనుకొనుచున్నారు. చట్టముప్రకారము, గవర్నరులు సర్వాధికారములను 93 సెక్షను క్రింద వహించి పరిపాలించుటకు మూడు సంవత్సరములకన్న వీలులేదు. ఇప్పు డా మూడుసంవత్సరములు ముగియనున్న సమయమున, ఆ యధికారములనే యుద్ధానంతరము పండ్రెండు మాసములవరకును గవర్నరులు వహించునటుల చట్టమును సవరింపబూని రి. కాని యేవిధముగనైనను ప్రతిష్టంభమును దొలగించి రాష్ట్రములందు ప్రజాయత్తప్రభుత్వము లేర్పడుటకును కేంద్రమున జాతీయప్రభుత్వము ఏర్పడుటకును ప్రయత్నములు జేయవలె నను ఆలోచన జేయుట లేదు. నిన్న కామన్సులో అమెరిగారు కార్మికసభ్యుని ప్రశ్నకు జబాబు చెప్పిన దానిలోను, భారత భవిష్యత్తును గురించి ఆయన కాక్సను హాలులో చేసిన ఉపన్యాసములోను గూడ పూర్వము జేయుచున్న వాదమునే యుద్ఘాటించిరి గాని భారత సమస్య పరిష్కారమగుట యుద్ధ భవిష్యత్తుకును ముఖ్య మను సంశము వారు గమనించలేదు. ఈ విధముగా భారత ప్రజాభిప్రాయమును మిత్రమండలి దేశములలోని అభిప్రాయమును తృణీకరించుట వలన గల్గు ఫలితము లెటు లుండునో యనియైనను వారు ఆలోచించి యుండవచ్చును. కాని, వారు అట్టి అవసరము లేనటుల దలంచి రని వారి దేశమున నవలంబించుచున్న చర్యలవలన స్పష్ట మగుచున్నది. ఇపుడు భారత ప్రభుత్వశాసనమును సవరించి గవర్నరుల పాలనమునే యుద్ధానంతరము పండ్రెండుమాసములవరకును ఉండునటుల జేయబూనుట వీటి కన్నింటికిని తలమానికముగ నున్నది.

ఎమరీ మంత్రి కాక్సన్ హాలులో ప్రసంగించుచు, ఏదో యొక వర్గమువారిచే దేశముపై విధింపబడిన రాజ్యాంగము నిలువనేర దని పల్కిరి. గాంధిమహాత్ముడును, కాంగ్రెసును తమకుచిత మని తోచిన రాజ్యాంగమును ప్రజలపై చొప్పించుటకు ప్రయత్నించుచుండి రని ఆరోపించుటకుగాను, అత డానిధముగ నుడివియుండెను. ఆ యారోపణయందలి సత్యాసత్యములమాట యటుంచుడు. ఎమరీగా రిపుడీ సవరణచట్టమువలన, యుద్ధానంతరమువరకును విధింప బూనుకొనిన నిరంకుశాధికారవర్గ పరిపాలనము, ప్రజలలో ఏ పక్షమువారి ఆమోదము నైన బడయుచున్న దని చెప్పగలరా? దేశము నందలి ప్రతిపక్షమును ప్రతివ్యక్తియును గూడ దానిని ఖండించి నిరసించుట లేదా? కాంగ్రెసు, ఈ దేశమున అత్యధిక సంఖ్యాకుల ఆశయముల వెల్లడించుచున్న దని, బ్రిటిషు ప్రభుత్వము నిర్ణయించిన నియోజకవర్గముల నిర్ణయముల వలననే వెల్లడి యైనది. అట్టి కాంగ్రెసు తన కుచిత మని తోచిన రాజ్యాంగమును వాంఛించినను, ప్రజాప్రాతినిధ్య సూత్రముల కొరకే బ్రతుకుచున్నంటి మని చెప్పకొను ఎమరీగా రెటుల ఆక్షేపింపగలరో తెలియకున్నది. ఈ దేశమున ప్రజ లెల్లరచేతను నిరసింపబడుచున్న అధికారవర్గ పరిపాలనా రాజ్యాంగమును ప్రజలపై చొప్పించుటకు సంశయింపని ఎమెరీగారా కాంగ్రెసుపై నిట్టి యారోపణల గావింపదగినది!

కాని, ఎమరీగారి ఆరోపణలయందు, యథార్థముగూడ ఏమాత్రమును లేదు. గాంధి మహాత్ముడు గాని, కాంగ్రెసు గాని, రాజ్యాంగ నిర్మాణమునందు తమ కెట్టి స్థానమును, ఎచటను గోరియుండలేదు. రాజ్యాంగ నిర్మాణాధికారమును, ప్రజల కొసగవలె నని మాత్రమే వారు గోరుచున్నది. దీనిని, ఎమరీగారుగాని, ప్రజాప్రాతినిధ్య పరిపాలనాభిమానులమని చెప్పకొను మరెవరు గాని యెటులాక్షేపింపగలరో తెలియకున్నది. అంతియ కాదు. యుద్ధానంతరమువరకు కాంగ్రెసువారి రాజ్యాంగ నిర్ణయ సమస్యను పరిష్కరింపగోరుట లేదు. అంతకుముందు, శత్రుదాడిని నిరోధించుటకు దేశమును సిద్ధపరచవలసి యున్న దని వారు దెల్పుచున్నారు. అందుకుగాను ప్రజలలో అన్నిపక్షములును గలసి జాతీయ ప్రభుత్వమును కేంద్రమున నెలకొల్పవలె నని కోరిరి. ఈ కోరిక విపరీతమైన దా? మిత్రమండలి విజయమును గోరు ఏ వ్యక్తిగాని దీని నాక్షేపింపగలడా? భారత దేశముపై తన ఆధిపత్యమును ఎన్నటికిని వదలు నుద్దేశము లేని సామ్రాజ్యవాంఛాపరుడు గాని ప్రతి ఆంగ్లేయుడు గాని దీని నంగీకరించుటకు గల ఆటంకము లేమి? అంతియకాదు. ఈ విషయమునగూడ గాంధిమహాత్ముడుగాని, కాంగ్రెసు గాని, ఏ విధ మగు పిడివాదమునకును దిగుటలేదు. ఆంగ్ల—భారతదేశములకు ఏర్పడిన ఈ వివాదమును, ఉభయులకును అంగీకారు లగు మధ్యవర్తులయెదుట నుంచి, వారి నిర్ణయమును శిరసావహించుటకు అంగీకరించుచున్నారు. గాంధిమహాత్ముడు—రూజ్వెల్టు అధ్యక్షుని స్వయముగ జోక్యము గల్గించుకొని సమాధానము కుదుర్పవలె నని కోరుచు వ్రాసిన లేఖవలన నీ విషయము స్పష్టపడుచున్నది. కాంగ్రెసును గాంధిమహాత్ముడును దెలుపుచున్న కోర్కెలు, అంతవిపరీతమైనవని ఎమెరీగారును బ్రిటిషు ప్రభుత్వమును నిజముగ భావించుచున్నయెడల,—ఈ వివాదమును, గాంధిగారు సూచించి నటుల—మధ్యవర్తి పరిష్కారమునకు పెట్టుట కెందులకు భయపడవలెను? ఆ పద్ధతి ననుసరింపకుండ, ప్రజాప్రాతినిధ్య రాజ్యాంగమును రద్దుచేసి, అధికారవర్గ పరిపాలనమునే సాగించుటకు, బ్రిటిషు ప్రభుత్వ మిపు డీ చట్టమును గావించుట, బ్రిటిషు ప్రభుత్వ సదుద్దేశములయందు భారతీయుల విశ్వాసమునకే గాక, మిత్రమండలి సంగ్రామాశయములకు గూడ గొడ్డలిపెట్టుగ నున్నది.

ఫ్యాక్టరీలప్రదేశంలో పోరాటం

స్టాలిన్గ్రాడు ఉత్తరభాగములో శత్రుపురోగమనం

స్థితిగతులు విషమముగా నున్నవి

డాన్‌నదిమీద కచాలిన్స్కా రష్యనులవశ మైనది

మాస్కో, సెప్టెంబరు 30:—

స్టాలినుగ్రాడులో ఉత్తరభాగమున ఫ్యాక్టరీ లుండు ప్రదేశములో యుద్ధము సాగుచున్నది. ఇచ్చట కార్మికులు నివసించు ప్రదేశముగుండ వాల్గానీరమును చేరుకొనుటకు శత్రువులు ప్రయత్నించుచున్నారు.

స్టాలిన్గ్రాడు రంగం

స్టాకుహోం, సెప్టెంబరు 30:—

"స్టాలిన్గ్రాడుకు ఉత్తరమునుండి పడమరగా పురోగమనము సాగించిన రష్యను సేనలు కచాలిన్‌స్కావద్ద డాన్‌నదీతీరము వరకు పోగలిగినట్లు రూఢిగా తెలిసినది.

డాన్ కీరము

డాన్‌నదిమీద నున్న కచాలిన్స్కాకును వాల్గానదిమీద నున్న డుబోవ్కాకును మధ్యనున్న యావత్తు ప్రదేశము యుద్ధరంగమైనది. స్టాలిన్గ్రాడుకు పోవు జర్మను సప్లయిలు చాలావరకు కచాలిన్స్కా వద్దనే డాన్‌నదిని దాటుచున్నవి. కాబట్టి కచాలిన్స్కా రష్యనుల వశమగుట జర్మను సప్లయిల నిరోధమునకు కారణ మగును." అని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాసెను.

ఇచ్చట రష్యనులను నిలిపి వేయుటకు శత్రువు సుమారు 30 డివిజనుల సేనను అనగా 6 లక్షల సేనను తెచ్చెను. డాన్ మీదుగా స్టాలిన్గ్రాడుకు సప్లయిలను కొత్త సేనలు రానిచో స్టాలిన్గ్రాడులో తమకు స్థితిగతులు శోచనీయమగునని గ్రహించి జర్మనులు డాన్ తీరము రష్యనులవశము కాకుండ నిగ్రహించుటకుగాను ఏమి చేయుటకైనను సంసిద్ధముగా నున్నారు.

ఇచ్చట డాన్ వాల్గాలమధ్య 25 జర్మను ఫిరంగి సైనికదళములు గలవు. దూరమునుండి రష్యను సేనలపై ఫిరంగి గుండ్లు వచ్చి పడుచున్నవి.

స్టాలిన్గ్రాడు వెలుపల

మాస్కో సెప్టెంబరు 30:—

ఇచ్చట కాక, స్టాలిన్గ్రాడు రంగంలో యుద్ధము భయంకరముగా సాగుచున్న రెండు ఇతర స్థలములు ఏవనగా స్టాలిన్గ్రాడు ఉత్తరభాగము, అచ్చట నగరమునకు వెలుపల నున్న కొండలు.

ఈ కొండలలో ఒక దానిని పట్టుకొనుటకు చేసిన వృథాప్రయత్నములో శత్రువు సుమారు 1700 మంది సైనికులను కోల్పోయెను. ఇచ్చట క్రొత్త జర్మను సేనలు వచ్చినప్పటికిని రష్యనులదే పైచేయిగా నున్నది.

కొండపైన ఫిరంగు లంచి వాల్గానదిమీదుగా వచ్చు రష్యను సప్లయిలపై వాటిని ప్రయోగించుట శత్రుసంకల్పము. కాని ఎంత పెనగులాడినను ఈ కొండ పట్టుపడలేదు.

స్టాలిన్గ్రాడు ఉత్తరభాగములో

డాన్‌తీరమువద్దను, స్టాలిన్గ్రాడు నగర ఉత్తరభాగమునకు వెలుపల సమీపమునను యుద్ధము ఈ విధంగా రష్యనులకు కొంత అనుకూలముగా నున్నను నగరములో స్థితిగతులు విషమముగానే యున్నవని చెప్పక తప్పదు. నగరములో ఉత్తరభాగమున ఫ్యాక్టరీల ప్రదేశములో యుద్ధము ప్రారంభమైనది. కార్మికులు నివసించు ప్రదేశము గుండా వాల్గానదిని చేరుకొనుటకు శత్రువు తీసికొనుచున్న శ్రమ యింతంత కాదు. వాల్గానదీతీరమును జర్మను లడ్డుకట్టినచో, తూర్పునుండి నదిమీదుగా స్టాలిన్‌గ్రాడులోని రష్యనులకు సప్లయిలు రాజాలవు.

స్టాలిన్‌గ్రాడుపరిసరములలో నున్న కొండమీద ఫిరంగులుపెట్టి, వాల్గామీదుగావచ్చు రష్యను సప్లయిలమీదను పైనికదళముల మీదను జర్మనులు రోజూ, గుండ్లువేల్చుచున్నారు. దీనితోపాటు సేనలుకూడ వాల్గా తీరమునకు చేర్చినచో రష్యను సప్లయిలను పూర్తిగా అరికట్టవచ్చును.

నగరములో ఉత్తరభాగమున యుద్ధము జరుగుచున్నచోట, ఫ్యాక్టరీల వరుసలు గలవు. జర్మనులు కొంతమారము ముందుకు పోయినట్లు రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు. పరిస్థితులు రష్యనులకు ఎక్కువ ఆశాజనకముగాలేవు. కాని రష్యను రక్షణలు భగ్నమైన సూచనలులేవు. శత్రుధాటియు ఏమాత్రమును తగ్గలేదు.

ఒకవీధి 4 సార్లు చేతులుమారెను. ఉదయంలేచి చూచునప్పటికి 355 జర్మను శవములు కనుపించెను. నాలుగువీధులు కలియునింకొకచోట గొప్పటాంకు పోరాటంలో రష్యనులు విజయమందిరి. కొన్నివందల మంది జర్మనుసైనికులు మరణించిరి.

రష్యనుల ముఖ్యబలం

రష్యనుల ముఖ్యబలము వారిఫిరంగులే. నగరములో పోరుచున్న రష్యను సేనలకే కాక వాల్గానదిలోనున్న రష్యను యుద్ధనావలకుగూడ బలమైన ఫిరంగులు కలవు. యుద్ధనావలలోనున్న ఫిరంగులు నదిబడ్డునున్న శత్రుఫిరంగుల పంక్తులను మూడింటిని మూడు పటాలములనాశనముచేసెను.

ప్రతి గజమునకు యుద్ధము

మాస్కో, అక్టోబరు 1:—

రష్యను రేడియో ప్రకటన:—

"స్టాలిన్గ్రాడు నగరంలో ప్రతివీధిలో ప్రతిగజము మేరను రష్యనులు రక్షించుచున్నను పరిస్థితి ప్రమాదకరముగా నున్నది. శత్రువు విపరీతసప్తమునకు లోనయ్యెను కొన్నిచోట్ల 100 గజములదూరము ముందుకు వచ్చెను. ఒక ఫ్యాక్టరీవద్ద 1500 మంది శత్రుసైనికులు మరణించిరి. నేటిఉదయము నుండి పొగలతోను మంటలతోను నగరము నిండిపోయినది.

కాకసస్ రంగము

బర్లిను, సెప్టెంబరు 30:—

కాకససు పడమటిభాగములో నవరాసిస్కుకు దక్షిణమునన్నున్న టుయెప్సేరేవు కొరకు యుద్ధము ప్రారంభమైనదనియు రష్యను సేనలును యుద్ధనావలును తీవ్రముగా ప్రతిఘటించుచున్నవనియు జర్మనురేడియో చెప్పెను. రష్యను సైనికదళములు కొన్ని నవరాసిస్కులో ప్రవేశించి పోరుచున్నవి.

మాస్కో, సెప్టెంబరు 30:—

మాస్కో రంగంలో రెజెవువద్ద రష్యను పురోగమన ఫలితంగా అచ్చట వాల్గా తీరము శత్రుసైనిక రహితమైనది.

ఫిన్లాండు సేనలుకూడ కాకససులో పోరుచున్నట్లు జర్మనులు గ్రహించి రేడియోద్వారా ప్రకటించిరి. తన సరిహద్దులవద్దమాత్రమే రష్యనులతో పోరు పద్ధతిని ఫిన్లాండు విడనాడినదని ఈ ప్రకటనలో కలదు.

తీవ్రయుద్ధము

మాస్కో, అక్టోబర్ 1:—

కాకససు తూర్పుభాగమున యుద్ధము చాలా తీవ్రమైనట్లు రష్యను రేడియో తెలిపెను.

ఇతర రంగములు

మాస్కో, సెప్టెంబరు 30:—

సెబాస్టపూలులో మిగిలిన జర్మనుసేనలిప్పుడు లెనిన్గ్రాడురంగంలో పనిచేయుచున్నవి. లెనిన్గ్రాడుపై జర్మనులవత్తిడి తగ్గించుటకుగాను సిన్యావినోవద్ద రష్యనులు ముమ్మరముగా యుద్ధము సాగించుచున్నారు. లెనిన్‌గ్రాడువద్ద మంగళవారం నాడు 36 శత్రువిమానములు కూలినవి.

శత్రు నౌకానష్టము

కడచిన 15 రోజులలో నల్లసముద్రములో 14 శత్రునావలను 7 ఫిరంగినావలను రష్యనులు ముంచిరి. 10 జర్మను నావలు దెబ్బతినెను.

వరోనెజు రంగంలో ఒక పట్టణములో కొన్నివీధులను రష్యనులు పట్టుకొనిరి.

ఉద్యోగుల మార్పులు

మద్రాసు, సెప్టెంబరు 30:—

ఈదినవ జానియరు ఇంజనీరులు ఎలక్ట్రికు అసిస్టెంటు ఇంజనీరుగ నియమించబడుదురు. జి. హెచ్. విమెర్లిగారు, కె. పద్మనాభం, హెచ్. ఎస్. కృష్ణయ్యంగారు ఎస్. మహాలక్ష్మి దాలిగార్లు.

జి. సంకట సుబ్బరావు, సి, బి. కుమారస్వామిగార్లు సూపర్‌వైజర్లు తాత్కాలికంగా అసిస్టెంటు ఇంజనీర్‌లుగ నియమించబడిరి.

ఎ. జయరాంగారిని పోలీసు డిప్యూటీ సూపర్నెంటుగ గవర్నరుగారు నియమించిరి.

చంగల్పటు జిల్లాబోర్డు వ్యవహారములందు జిల్లా కలక్టరుకి తోడ్పడుటకు ఖాజా ఎ. కె. ఖాను డిప్యూటీ కలక్టరుగారిని ప్రభుత్వం వారు నియమించిరి.

పాత వెండిరూపాయల 1943 మే 11 నుండి చలామణి రద్దు

ఢిల్లీ, సెప్టెంబరు 30:—

5 వ జార్జి ముద్రగల్గినట్టి పాతవెండి రూపాయలున్నూ 6 వ జార్జి ముద్రగల పాతవెండి రూపాయలున్నూ 1-5-43 తేదిమండియు చలామణియగుటకు వీలులేదని ఇండియా ప్రభుత్వపు ఖజానాశాఖవారు ప్రకటించిరి. 6 వ జార్జి ముద్రగల కొత్తనడిగాడి అంచుగల రూపాయలు మాత్రమే చలామణిలో నుండగలవు.

పాత వెండిరూపాయలను 1-5-43 తేదీ అనంతరం కొంతకాలంవరకు బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరములలోని రిజర్వు బ్యాంకులు మాత్రము స్వీకరింపగలవు. తిరిగి ఒక తేదీ నిర్ణయించే వరకు అచ్చట మాత్రమే స్వీకరింపబడును. ఆదేవిధంగా పాతవెండి అర్ధరూపాయలకు కూడా యీ ఉత్తరవు వర్తించుచున్నది.

వెండి నాణెములను ముద్రించుటకు వెండి ఖర్చును తగ్గించవలె ననియు, దొంగనాణెములు ముద్రణకు వీలులేకుండా చేయవలె ననియు ఇండియా ప్రభుత్వం ఉద్దేశించియుండుటచేత యీ ఉత్తరవు వేడు జారీ చేయబడినది. కొత్తరకం ఆరవజార్జి ముద్రగల నాణెములస్టాకు సమృద్ధిగా నున్నది.

మద్రాసుకార్పొరేషను పనివారి వసతిగృహాల నిర్మాణం వాయిదా

ప్రభుత్వఋణమును వాపసుచేయు తీర్మానం

మదరాసు, అక్టోబరు 1:—

మదరాసు కార్పొరేషను సంఘం సాధారణసమావేశము నిన్నసాయంకాలం మేయరు వి. చక్రయ్యచెట్టిగారి అధ్యక్షతను జరిగినపుడు, మదరాసు ఎక్సైజు లైసెన్సింగు బోర్డునకు ప్రతినిధులుగ మార్తాండం పిళ్లై, అబ్దుల్ ఖాదరుగార్లు ఎన్నుకొనబడిరి.

ఐదేండ్లకోసారి ఇండ్లపన్నులు మార్చుటకు నోటీసులు ఉపసంహరించుకోడానికి ప్రభుత్వవారంగీకరించినందున, వారి జబాబు రిశార్డుచేయబడెను.

తిరువళిక్కేణి సముద్రతీరమునందున్న ఎస్వీరియం కాఫీహోటలు భవనమును మోడరను కేఫ్ యజమానివద్ద రూ 1800 లకు కొని రూ 1500 అదనంగా ఖర్చుచేసి దానిని పశనమందిరంగా మార్చుటకు తీర్మానించబడెను.

పనివారికి వసతి గృహాలు

త్యాగరాయనగరంలో కోడంబాకం హైరోడునందు పనివారికొరకు చవుకగా అద్దెయిండ్లు కట్టించి యిచ్చుటకు కనీసపు టెండరు ఇ. కె. రాఘవరెడ్డిగారిది అంగీకరించాలను తీర్మానంపై దీర్ఘమగు చర్చ జరిగెను. పెనుటీకు తప్ప యింకేకలపైన వాడవలెనని, వివిధ ఉపసంఘముల సమష్టి సమావేశమునందు తీర్మానించబడెను. ఇతర విధములకు యిట్టికలప దొరకనపుడు ఆన్కూ పద్ధతిని వెనుటీకునే గట్టిపరచి దానితోనే యిండ్లు కట్టుటకు అనుమతించాలని కమిషనరుగారు సూచించిరి. కలపదొరకదను కారణమున రెండునెలల క్రిందట చిచ్చగాండ్ర వసతిగృహం నిర్మింప మానుకొన్నందున, యిపు డీఅద్దెయిండ్లు కట్టుటకూడ మానుకోడం మంచిదనియు. ఏడాదిలో యుద్ధం ముగిస్తేఅప్పుడు కాంక్రీటుయిండ్లే కట్టవచ్చు ననియు తియబాల్డుగారు రనిరి.

కలపదొరకనందున కట్టడం మానుకోవాలని టి. సుందరరావు నాయుడుగారు ప్రతిపాదించిరి. కంట్రాక్టరుల కివ్వక కార్పొరేషను ఇంజనీరులే కట్టించాలని యింకొకరు ప్రతిపాదించిరి.

ఈ సందర్భమున సభ్యులు కార్పొరేషను ఇంజనీరు శాఖను విమర్శించిరి. కమిషనరుగారు బదులుచెప్పుచు, యీభవనముల కొరకై 2లక్షలు ప్రభుత్వంవద్ద అప్పుతెచ్చి అనవసరంగా పడేండ్లయి వడ్డీయిచ్చుకొనుచుంటిమనియు, కంట్రాక్టరుకడితేనే చవుకగ అగుననియు, ఆలస్యానికి కారణం కార్పొరేషనుశాఖవారుకాదనియు, నేటిపరిస్థితులే కారణమనియు చెప్పిరి. ఇండ్లుకట్టినచో యిపుడు కట్టాలి, లేకున్న ఋణం ప్రభుత్వానికి వాపసుచేసి, తిరిగి కట్టదలచినపుడు పుచ్చుకోవచ్చుననిరి.

ఆప్రకారము తియబాల్డుగారు తీర్మానం ప్రతిపాదించగా 17 అనుకూలురు, 7 మంది ప్రతికూలురతో అంగీకరించబడెను.

రాకపోకలు

మదరాసు, అక్టోబరు 1:—

అడ్వైజరు సాంతి రామమూర్తిగారు నిన్న రాత్రి నేలంపోయిరి.

బొబ్బిలి రాజాగారు, సాల్టు కలక్టరు రైటుగారు నిన్న ఉదయం మదరాసు వచ్చిరి.

ఆహారపదార్థాల ధరలు

అవసరమైనచో కంట్రోలు చేయబడును

మద్రాసు ప్రభుత్వ ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 29:—

ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించిరి:—

కొద్ది వారాలనుంచి ధాన్యం, బియ్యం, యితర కాయధాన్యాల ధరలు పెరుగుటను ప్రభుత్వంవారు గమనించుచున్నారు. రయితులు యుద్ధానికిపూర్వం ధరల మాంద్యమనుభవించినందున యిపుడు వారికి కలిగే లాభాలు పోకుండుటకై, వీలయినంతవరకు వారి వ్యాపారానికి ఆటంకములరాదను ఉద్దేశంతో యింతవరకు జోక్యం కలిగించుకోలేదు. కాని జూనునుండి, యీ ధరలు పెరుగుట, ఆర్థికస్థితి కారణం కాక, అనవసరంగా కొని దాచుటవలనను, సరకుండి అమ్మకుండుటచేతను, జరుగుచున్నదని తెలిసి వారు రాష్ట్రం వెలుపలకు ఎగుమతిచేయరాదనియు వ్యాపారస్థులకు లైసెన్సులోసంగియు కొన్ని యేర్పాటులు ప్రభుత్వంవారుచేసిరి. రాష్ట్రంలో ఒకచోటనుండి యింకోచోటికి రవాణా యేర్పాట్లకుగూడ కొన్ని నియమాలు విధించిరి. దేశంలో తగినసరకున్నది. కనుక యీ నియమాలవలన ధరలు నిలుకడగ సరసంగా నుండునని యు, కంట్రోలుచేయుట అనవసరమనియు, ప్రభుత్వంవారు దలంచిరి. వర్తకులు ఈయత్నము నందు తోడ్పడెదరని నమ్ముచున్నారు. ఈ యత్నాలు విఫలమయినచో దాచినసరకు విక్రయానికి బయటపెట్టకున్నచో ఇంకను ధరలుహెచ్చినచో ప్రభుత్వంవారు కంట్రోలు నియమములు అమలుజరుపవలసివచ్చును. విక్రయానికి సరకు బయటపెట్టకుండినవారు ప్రభుత్వంవారి కంట్రోలు నియమాలవలన ఆర్థికంగా నష్టపోవుటేగాక, వారికిచ్చిన లైసెన్సులుకూడ రద్దుచేసి యికముందు వ్యాపారం చేయుటకీలేకుండుటేగాక, డిఫెన్సు రూల్సుప్రకారం శిక్షకూడ విధింపబడుదురని ప్రభుత్వంవారు హెచ్చరించుచున్నారు.

శ్రీ పంగల నరసింహ దీక్షితులుగారు

స్మాల్‌కాజెస్‌కోర్టు జడ్జిగ నియామకం

నెన్నపురి, అక్టోబరు 1:—

ప్రస్తుతం మదనపల్లి జిల్లాముసబుగనున్న శ్రీ పంగల నరసింహ దీక్షితులు గారిని సబార్డినేట్ జడ్జిగ యాక్టుచేయుటకు నియమించి, కీ. శే. ఆర్ టి. కృష్ణమాచారియర్‌గారి స్థానే మద్రాసు స్మాల్‌కాజెస్ కోర్టు మూడవ జడ్జిగ నియమించి రని ఈ వారపు గెజెటు ప్రకటన తెలుపుచున్నది.

హైకోర్టు సెషన్సు

మద్రాసు హైకోర్టు 1942 సం. నాల్గవ సెషన్సు నవంబరు 2 వ తేదీ నుంచి ప్రారంభ మగును.

డాక్టర్ కుందన్‌లాల్ ఖేటాల్స్ నారీనా రు. 2-8-0

గుణంలేకపోతే బుజువుపరిస్తే రు. 100/-లు బహుమతి అదివరకు మగ లేక ఆడ సంతానం కలుగక పోయినా తప్పకుండా మగ శిశువు కల్గుతాడు. గర్భధారణకు 2,3 నెలల మధ్య తీసుకోవలెను. d (2-65)

KHETAL PHARMACY., 200, FARIDKOTE. (Pb)

చర్మాసబ్బులు వాడుడు.

"ఇందులో క్రొవ్వు చేరదు. ఇవి చేపోత సబ్బులు. పూర్తిగా స్వదేశీవి.

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము

పండిత నోరి రామశాస్త్రిలవారి క్షీరవర్ధని తల్లిపాలను వృద్ధిచేయును

ఆయుర్వేద నిలయం, బెజ

ఫ్లాలసుగుండిలమ్యాం

సవాపేహము, మేహపాడలు, మచ్చలు, చర్మరోగములు, స్త్రీల నొప్పులు, మొ॥ వాటిని ఖండించును. 20 తు॥ డబ్బి 1/4 వి. పి. 0-7-0 పి. శి. ఎ. అండ్ కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా. No. 5.

యుద్ధం—మీ భవిష్యత్తు

భవిష్యత్ జీవితంలో ఏనాటి కానాడు బహు మార్పులు కనపిస్తున్నాయి. అవి ఏవరెవరికి ఎలా వర్తిస్తాయో తెలిసికోవలసిన అవసరం ప్రతివారికీ వుంది.

సంవత్సర ఫలితం నెలవారీగా రు. 2-8-0; 5 సంవత్సరములకు నెలవారీగా రు. 7-8-0; పూర్తి జీవితం. (అనేక హంశములతో) రు. 15-0-0.

మరా:-జననతేదీ, టైము లేక జాతకం పంపవలెను. అర్డరుతో పూర్తిసొమ్ము పంపవలెను.

పురుషోత్తమాచారియర్ "రవి జ్యోతిష్ నిలయం"
నర్సాపురం, పి॥ గో॥ జిల్లా.

హిందూదేశములోని బలహీనజనులకు

ఒక సుప్రసిద్ధ డాక్టరు సలహా

ఇండియాలోని జనులు ఇతర దేశీయుల కంటె, బలహీనత, ధాతుపుష్టి లోపించుట మొదలగు వ్యాధులచే మిగుల బాధపడుచున్నారు. వ్యాపారులు తమ ప్రకటనలచే జనులను ఆకర్షించి తమ మందులచే వారి ఆరోగ్యమును పోగొట్టెదరు. ఇటువంటి ప్రకటనలను చూచి, మీ ఆరోగ్యమును ధనమును పోగొట్టుకొనకుడు. హిందువులయొక్క బలహీనతి మొదలగు వ్యాధులనుపోగొట్టి, ధాతుపుష్టి కలిగించుటకు, ఆయుర్వేద యూనాని వైద్యనిపుణులు ఒక అమూల్యమైనమందును కనిపెట్టిరి.

ఈ మందును ఉపయోగించుటవలన నేలకొలది మంది కోలుపోయిన యౌవనమును మరల పొంది సుఖజీవనము గడుపుచున్నారు. ఇదివరకు డాంబిక ప్రకటనలమూలముగ ధనము ఆరోగ్యము పోగొట్టుకొన్నవారు యిప్పుడైనను ఆరోగ్యమును సంపాదించి సుఖజీవనము చేయుడు.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

ఏడుదినములలో యౌవనవీర్యశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీకాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము గలిగినట్లు తెలియును. ఏడవదినము పరిపూర్ణారోగ్యమును బలమునుపొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందులపేరు "రేజూవిన్".

ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. మా "రేజూవిన్" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు పంపెదము" అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల మందువెల రూ. 5/- తపాలాచార్జి రు 0-8-0 ప్రత్యేకం.

మరా:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

Address:
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.B.41, DELHI.

మీరేల

సన్నపడి ఆరోగ్యమును పెంపొందించుకొనగూడదు

ప్రతిదినము రాత్రి రెండుబైల్ బీన్స్ పుచ్చుకొనవలెనను సూత్రమును అనుసరించిన ఉపవాసములు చేయకుండ, లేక ఎక్కువవ్యాయామము చేయకుండ మీరు ఆరోగ్యముగను, బక్కపల్చగాను, అందముగను నుండవచ్చును.

బైల్ బీన్స్ మీకు ఒక్కదినములోనే గుణమును కలిగించును. త్వరలోనే మీయొక్క స్థూలశరీరములో మార్పు కాన్పించును. అందరుచేత ప్రతివారు ఆశ్చర్యపడునట్లు యీ బైల్ బీన్సువల్ల, నిద్రించుచు, సన్నపడుదు.

రోజు 1,000,000 బైల్ బీన్స అమ్మబడుచున్నవి. సుందులవర్తకులందరుఅమ్ముదురు. ఖరీదు సీసా రు. 1/- కాంపిల్సుకు వ్రాయుడు. పోస్టేజికి అణాచీటీ పంపుడు.

దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

బైల్ బీన్స పనిచేయు విధము:-బైల్ బీన్స శ్రేష్టమైన వనస్పతులచే తయారుచేయబడుటవల్ల వాటిని సుఖముగా ప్రతిరాత్రి సేవించవచ్చును. అవి మీ శరీరలావణ్యమును బలపర్చును. రక్తమును శుభ్రపర్చును. ప్రతిదినము సుఖవిరేచనమగునట్లు చేయును. ఈ విధముగా మీ ఆరోగ్యమును వృద్ధిచేయుచు అందమును చేకూర్చును.

BILE BEANS

బైల్ బీన్స మీ ఆరోగ్యమును, అందమును వృద్ధిచేయును.

ముట్నూరు కృష్ణారావుగారి అరెస్టు

తెనాలితాలూకా ప్రచారకులకు శిక్షలు

శ్రీమతి గోళ్లమూడి రత్నమ్మగారి అరెస్టు

(మా విలేఖరుల వద్దనుండి)

మచిలీపట్నం, సెప్టెంబరు 30:— సుప్రసిద్ధ కాంగ్రెసువాదులును, కృష్ణాపత్రిక సంపాదకులును అగు శ్రీ ముట్నూరి కృష్ణారావుపంతులుగారిని యీవాళ మధ్యాహ్నం ఇండియా డిఫెన్సు రూల్సు క్రింద అరెస్టుచేసిరి. తూర్పుకృష్ణా కాంగ్రెసు సంఘ కార్యదర్శి దామరాజు పట్టాభిరామారావుగారిని గూడ అరెస్టుచేసిరి. ఉభయులును బందరు సబ్ జైలులో రిమాండునందున్నారు.

నిడుబ్రోలు అరెస్టులు

సెప్టెంబరు 30:— శ్రీ ఘంటా సీతారామయ్య, ఘంటా నరసింహారావు, యం. జగపతిరావు (గూడవల్లి) గార్లను చెరుకుపల్లిలో కాంగ్రెసు మీటింగులలో వుపన్యాసములు యిచ్చినందుకు దేశరక్షణ చట్టము క్రింద చందోలు పోలీసు సబు యిన్స్పెక్టరుగారిచే అరెస్టు చేసి యిచ్చుటకు తీసుకరాబడి పొన్నూరు సబు జైలులోనుంచబడిరి.

దివిసీమలో 144 సెక్షను

అవనిగడ్డ, సెప్టెంబరు 30:— అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు గ్రామాదులలో 144 సెక్షను సెప్టెంబరు 25 వ తేదిలగాయకు 15 రోజుల వరకు అమలులో నుండునట్లు అధికారులు ఉత్తరువు జేసిరి.

తెనాలి తాలూకా కాంగ్రెసు ప్రచారకులకు శిక్షలు

తెనాలి, సెప్టెంబర్ 30— తెనాలి తాలూకా పెదపూడి గ్రామవాస్తవ్యులు శ్రీజాస్తి వెంటక సర్వయ్య శ్రీరాపర్ల ఆదెయ్య (అమృతలూరు) శ్రీ ఆవుల నరసింహారావు (మూల్పూరు) శ్రీ రామానందస్వామి (తెనాలిఓంకారాశ్రమం) గార్లు కాంగ్రెసు ప్రచారము గావించుచు జాతీయపతాకములతో నిషేధకరపత్రములు బంచుచుండగా గురవారెడ్డిపాళెంలో ఒంగోలుతాలూకా పోలీసువారు అరెస్టుగావించి ఒంగోలు సబ్ కలెక్టరుగారివద్ద ఇండియా డిఫెన్సుయాక్టు ప్రకారం కేసును దాఖలు జేసిరి. కలెక్టరుగారు విచారించి పైవారికి ఒక్కొక్కరికి 2 సంవత్సరములు కఠినశిక్ష విధించిరని తెలియుచున్నది.

శ్రీమతి గోళ్లమూడి రత్నమ్మగారి అరెస్టు

తెనాలి, సెప్టెంబరు 30:— తెనాలి తాలూకా చేబ్రోలు వాస్తవ్యురాలును, సుప్రసిద్ధ కాంగ్రెసు ప్రచారకురాలును, గుంటూరు జిల్లా బోర్డు సభ్యురాలును అగు శ్రీమతి గోళ్లమూడి రత్నమ్మగారిని నేడు తెనాలిలో కారుస్టాండు వద్ద చేబ్రోలు కారునుండి దిగుచుండగా తెనాలి పోలీసువారు అరెస్టుగావించి సబ్ జైలులో నుంచిరి.

జగ్గయ్యపేటలో అరెస్టులు

నందిగామ, సెప్టెంబరు 30:— 18 తేది రాత్రి చింతామణి నాటకప్రదర్శనములో టపాకాయ ప్రేలుడు జరిగిన సందర్భమున 21 తే డాక్టరు కల్యకొలను శోభనాద్రి, పెద్దవరపు నాగభూషణం, దివ్వెల విశ్వనాథంశ్రేష్ఠి, నకరికంటి కృష్ణమూర్తిశ్రేష్ఠి, చోడవరపు బాపనయ్యశ్రేష్ఠి శ్రీమల్ల నాగయ్యనాయుడు తూమాటి మోగానందాచార్యులుగారలను అరెస్టుచేసిరి. వారు జామీనుమీద విడుదలచేయమని పిటిషను పెట్టుకోగా అది త్రోసివేయబడెను.

శ్రీ సాధురామకృష్ణయ్యగారు (నందిగామతాలూకా నిర్మాణసంఘ కార్యదర్శి) రాజమండ్రి జైలునుంచి 26 తేది విడుదలయైనారు.

అనంతపురంలో అరెస్టులు

సెప్టెంబరు 30:—అనంతపురం పోలీసువారు మొన్నసాయంకాలం చం. వీరభద్రరావు, ఇ. రామకృష్ణారెడ్డి అను యిద్దరిని యుద్ధవ్యతిరేక కరపత్రములు పంచినందుకు భారతరక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేసిరి. సబ్ డివిజనల్ మేజస్ట్రీటుగారివద్ద రేపటి దినం కేసు విచారణచేయబడునని తెలిసినది.

అనంతపురంలో లేజీలో యిదివరలో సంభవించిన అగ్నిప్రమాదమునకుగాను పరుముస్గరుపైన కేరమారోపించుచు స్టేషనరీ సబ్ మేజస్ట్రీటుగారి కోర్టులో ఐ. పి. సి. 120 బి. 436 సెక్షనల క్రింద చార్జిషీటు దాఖలు చేయబడినట్లు తెలిసినది. అందులో యైనివిదియుమంది కళాశాలవిద్యార్థులను శ్రీయుతులు కె. ఎస్. శాఖవాచార్యులు జి. వెంకటరెడ్డి, ఎన్. రాజశేఖరరెడ్డి, ఐ. సదాశివన్, బి. వెంకటప్పగారును కలరు.

హిందూపురము విద్యార్థుల సమ్మె

హిందూపురము, సెప్టెంబరు 30:— స్థానిక ఉన్నతపాఠశాల విద్యార్థులసమ్మె మామూలుగా సాగుచునే యున్నది. మొన్నటిరోజు పెనుగొండకు విచారణకై పిలుచుకొనిపోయిన 4 వ ఫారము విద్యార్థిని జామీనుమీద వదలి, కేసు అక్టోబరు నెల 8 వ తేదీకి వాయిదా వేయబడెను. స్కూలుపై రాళ్లు రువ్వెననుటయే ఇతనిపై గల నేరము. హెడ్మాష్టరుగారు, విద్యార్థులు సమ్మెనడుపను పహాయపడినారని మునియప్ప, (5 వ ఫారము) బి. గోవిందప్ప (4 వ ఫారము) అను ఇద్దరు విద్యార్థులను స్కూలునుండి తీసివేశారు. 3 వ ఫారములో మరియొక విద్యార్థిని 15 రోజులు సస్పెండు చేసినందున ఆతరగతిలోని విద్యార్థు లెవరును బడికి హాజరుకాలేదు. స్థానిక పోలీసువారు సమ్మె విషయము విచారించను ప్రతినిత్యము కొందరు విద్యార్థులను స్టేషనుకు రప్పిస్తున్నారు. నిన్నటిరోజు మునియప్ప (5 వ ఫారము) అను విద్యార్థిని పోలీసులు స్థానికస్టేషనులో రిమాండు నందుంచినారు. ఇతను నిషిద్ధకరపత్రములను గోడలకు అంటించినా డని పోలీసు కేసు.

ధర్మవరము

సెప్టెంబరు 28:— టెలిగ్రాఫ్ తంతులు త్రెంచివేసిరను కారణమునను తాలూకాకు చేరిన కుంటిమద్ది గ్రామవాసుల కిరువురకు శిక్ష విధింపబడినది. వారిని మొన్న శనివారమిచటినుండి బళ్లారిజైలుకు కొనిపోయిరని తెలిసినది.

గుడివాడతాలూకాలో 144 సెక్షను

గుడివాడ, సెప్టెంబరు 29:— గుడివాడ సబ్ డివిజనలు మేజస్ట్రీటు మహమ్మదు గౌసుసాహెబుగారు క్రి. ప్రొ. కో. 144 సెక్షనుక్రింద ఉత్తరువుజేయుచు గుడివాడతాలూకాలో సెప్టెంబరు 29 నుండి రెండుమాసములు శాసనోల్లంఘనమును ప్రోత్సహించు సభలుగాని, ఉత్సవములు గాని జరుపరాదని నిషేధించిరి. అట్టి ప్రచారము బ్రిటిషు ఇండియారక్షణకును, ప్రజల క్షేమమునకును, శాంతిభద్రతకును, యుద్ధ నిర్వహణకును భంగము గలుగచేయుచు ప్రాణమునకు ఆస్తికి భంగము గలుగచేయు చర్యలకు దారిదీయును గావున దానిని అణచుట అవసరమని ఆ ఉత్తరువులో తెలుపబడినది.

కోర్టునకు వెళ్లడం మానివేయుట

నంద్యాల, సెప్టెంబర్ 27:— ఆళ్లగడ్డయందలి న్యాయవాది యగు శ్రీయుత యెద్దుల మద్దులేటిరెడ్డి బి. ఏ. బి. ఎల్. గారు, ప్రభుత్వమువారి నిర్బంధవిధానమునకు అసమ్మతి సూచకముగా, కోర్టుకు వెళ్లుట మానివేసియున్నారు.

15 సం॥ బాలుడిపై కేసు

కడప, సెప్టెంబరు 29:— కడప తాలూకా నందిమండలము గ్రామములో ఎలిమెంటరీ పాఠశాలలో చదువు 15 సం. ఈడు గల శ్రీ. యస్. సోమిరెడ్డి అను విద్యార్థి కడప- పులివెందుల టెలిగ్రాము తంతెల మూడు ఇంసులేటర్లను విరుగ కొట్టినందుకు— ఇండియా రక్షణ చట్టముక్రింద నేరము చేసినట్లు కడప ఫస్టుక్లాసు సబ్-డివిజనల్ మేజస్ట్రీటు గారు భావించి, ఆ పిల్లవానిని వానితండ్రికి వొప్పగించి ఒక్క సంవత్సరము మంచిప్రవర్తనకై తండ్రివద్ద రు 200/- లకు జామీను పుచ్చుకొనునట్లు ఉత్తరువు చేసిరి.

యడ్లపల్లి కాంగ్రెసు ప్రచారకుల అరెస్టు

తెనాలి, సెప్టెంబరు 29:— తెనాలితాలూకా, యడ్లపల్లి వాస్తవ్యులు శ్రీ వెలగా చెల్లయ్య, శ్రీ మన్నె సుబ్బారావు, అలపర్తి వెంకటకృష్ణయ్య గార్లు జాతీయపతాకములు ధరించి కాంగ్రెసు ప్రచారము గావించుచు నిషేధకరపత్రములు కాంగ్రెసు తీర్మానములు పంచిపెట్టుచూ తిరుగుచుండగా, తెనాలితాలూకా పోలీసువారు అరెస్టుగావించి పై ముగ్గురిని తెనాలికి తీసికొనివచ్చి సబ్ జైలునందుంచిరి.

వసతిగృహాలను ప్రభుత్వం కోరుట

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 27:— ఇచ్చట వర్తకులు నివాసముల నేర్పరుచుకొని వ్యాపారము సాగించుకొనుచున్న రెండు ఇండ్లను అక్టోబరు 1 వ తేదీకి యిక్కడ పి. డబ్ల్యు. డి. ప్రత్యేకశాఖలో పనిచేయుచున్న ఉద్యోగస్థులకు ఆరునెలల పర్యంతం అప్పజెప్పవలెనని యాలు 75-ఇండియా రక్షణ చట్టముక్రింద నోటీసులను బెల్లా కలెక్టరుగారు యిచ్చారు. దీని నతిక్రమించిన యాలు 75-ఎ (7) ఇండియారక్షణచట్టముక్రింద మూడుసంవత్సరముల పర్యంతం జైలు శిక్ష లేక జరిమానా విధింపబడునని తెలుపబడెను.

పైయింజక్షను తగిన కంపెన్సేషను యిచ్చెదమని నోటీసులో తెలుపబడెను.

కేరళ కోల్‌టార్ సోప్
వ్యాధి క్రిములను సంహరించును

మహా సూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్వరసాయనశాల, ముక్త్యాల

ఉచితము

మా న్యూగోల్డు నగల ఏజన్సీని తీసుకుని నెలకు రు. 500/- సంపాదించుకోండి ఒక జత చెవిపోగులు, రెండు ఉంగరాలు, రెండు జతల గాజులు, నాల్గు తులాల న్యూగోల్డు శాంపిలు కెట్టుగా పంపుతాము. ఏజన్సీ మరతులు క్యాటలాగు ఉచితము. c (2-65)

MODERN GOLD INDUSTRIES,
NISBET ROAD, LAHORE.

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ పీథి, తెప్పకుళం.

బర్మాప్రభుత్వము

రైల్వే డిపార్టుమెంటు

బర్మా రైల్వే ఉద్యోగుల క్లెయిములు

ఇండియాకుగాని సిలోనుకుగాని చేరుకొంటిమని తెలియపర్చుకొనిన బర్మా రైల్వే ఉద్యోగుల కందరికి ప్రశ్నాపత్రములు పంపబడినవి. ఏ ఉద్యోగికైనా సదరు ఫారం అందనిచో, అందలేదని వెంటనే యీ అడ్రసునకు తెల్పుకొనవలెను. తన శాఖయొక్క ప్రధానోద్యోగి, C/o బర్మాప్రభుత్వపు శెక్రెటరీ, రైల్వే డిపార్టుమెంటు, టెలిగ్రాఫ్ బిల్డింగ్, సిమ్లా. సదరు ప్రశ్నాపత్రమును సరిగా పూర్తి చేసి పంపినచే గాని, శబ్బందీ కెట్టి డబ్బు యివ్వబడదు.

సిమ్లా 22-9-1942 }

శెక్రెటరీ, బర్మా ప్రభుత్వము,
రైల్వేశాఖ, సిమ్లా

విచారపడవద్దు! ఈ తరుణం మీకై వేచివుంది!!

మీలో ప్రతి ఒక్కరూ రు. 2000/-ల మొత్తం బహుమతిని పొందగల పోటీ ఇది ఒక్కటే.

నిబంధనలను వివరములను జాగ్రతగా చదవండి.

పోటి నెం. 39.) (ఆఖరు పోస్టింగ్ తేదీ 13-10-1942.



అన్ని సరియైన 15 ప్రైజులు పంచబడును. ఈ దిగువ ప్రైజులన్నియు ఆయాగెల్చువారులకు గ్యారంటీ చేయబడినవి. వసూలును బట్టి అవి యెన్నడు మారవు.

బొంబాయి ఇండియన్ బ్యాంకు లిమిటెడ్‌లో డిపాజిట్టు చేయబడిన మా సీల్డుసొల్యూషనుతో సరిగానుండు అన్ని సరియైన సొల్యూషను పంపు ప్రతివారికి అన్ని సరియైనబహుమతులు రు. 2000/-

రూ. 100/-ల బహుమతి యే రెండు వరుసలైన సరిగానున్న ప్రతివారికి
రూ. 20/-ల బహుమతి యే 1 వరుసయైన సరిగానున్న ప్రతివారికి
రూ. 5/-ల బహుమతి మొదటి రెండు అడ్డపుఅంకెలు సరిగానున్న ప్రతివారికి

ఈ చదరములో 7 మొదలు 22 వరకు గల అంకెలను వాడి వేసిన అంకె నుల్లీ వేయకుండ, ప్రతి కాలము వరుసయున్న, రెండు హైమూలలు కూడిన మొత్తం 58 వచ్చునట్లు కూర్చవలెను.

ఆఖరు పోస్టింగు తేదీ 1942 అక్టోబరు 13

అన్ని ఎంట్రీలు 1942 సం॥ అక్టోబరు 17-వ తేదీవరకు తీసుకొనబడును. తర్వాత వచ్చిన యేయెంట్రీగాని విచారింపబడదు.

ఫలితములు 1942 సం॥ అక్టోబరు 29-వ తేదీన పోటీదార్లకు పంపబడును. ఫలితములు చేరనిచో ఒక వారము రోజులలో మాకు తెలియపర్చవలెను.

ప్రవేశరుసుము:—ఒక యెంట్రీకి 1 రూపాయి, 3-కి రూ 2/-లు. 8-కి రూ 5/-లు.

నిబంధనలు:— పైన చెప్పిన చేటుప్రకారం తెల్లకాగితంమీద ఎన్ని జవాబులైనను పంపవచ్చును. రుసుము, మనిఆర్డరు లేక ఇండియన్ పోస్టలు ఆర్డరుద్వారా పంపి, యం. ఓ. రసీదును యెంట్రీలతో పంపవలెను. ఈపోటీలో అన్ని సరియైన ప్రైజులు గెల్చువారి సంఖ్యనుబట్టి పంచిపెట్టు మొత్తము రు. 30,000/- లకు హెచ్చుగాని తగ్గుగాని యగును. మా సీల్డు సొల్యూషనులోని ప్రతి అరకు, సంఖ్యకు సరిగా నున్న సొల్యూషను మాత్రమే సరియైనదిగా పరిగణింపబడును. మీరు పంపే యెంట్రీలకు వరుస నెంబరు వేసి అందులోపంపే ఎంట్రీలమొత్తము సంఖ్యను తెలుపుడు. Write your name, address and entry figures clearly in English only. ఫలితములకు ఎంట్రీలతో చీటీ అంటించిన మీ అడ్రెసు వ్రాసిన కవరును పంపవలయును. ఈ పోటీకి సంబంధించిన విషయము లన్నిటిలో మేనేజరు నిర్ధారణే కడపటిది. అదే న్యాయకీర్త్యా బద్ధమైనది. ఇది ప్రవేశమునకు ముఖ్యమైన మరతు. మీ జవాబులను, రుసుమును పంపు విలాసం.

Sealed Solution to Contest No. 37

1st Row	9	18	15	8
2nd Row	16	7	10	17
3rd Row	12	19	14	5
4th Row	13	6	11	20

The Manager,
The National Distributing Co.
Mherwan Building, (A.P.D.) Sir Pherozeshah Mehta Road, Fort, BOMBAY.

మా పోటీ నెం. 37 లో గెల్చిన కొంతమంది

శ్రీమతి ఇందిరాబాయ్ భివాల్‌కర్, 430, పానివార్ పేత్, పూనా సిటీ.

యస్. నడేసర్, ఉపాధ్యాయుడు, గిరిండి ఎల్లాగ్రూప్, రంగలా, సింహళం.

జనార్దన యం. సెట్టి, కన్నడం స్కూలు, ప్రధానోపాధ్యాయుడు, పోస్టు బనికికోడి; శ్రీమతి జె. పి. మిస్ట్రీ, C/o. బరన్ పూర్ సీనియర్ క్లబ్, బరన్ పూర్ పోస్టు. సుక్రాందాసు యల్. దోడా, పి. డబ్ల్యు. డి. సబ్ డివిజనల్ ఆఫీసరు గుమస్తా, మిర్ పూర్ పోస్టు. యం. కె. కుమారన్, సప్లయి డిపో, మరియని పోస్టు, అస్సాం. హెచ్. జే. పీటర్, డెడిగామా, కెగల్లా, సింహళం.

ఎ. సి. రోస్, మటారా, సింహళం. కె. సి. జి. వాయర్, డింబులా పోలీస్ స్టేషన్, కొటగాలా, సింహళం. ఆర్. జి. సెరసింఘి, గిర్గోడా ఎస్టేటు, ఎల్పిటియా, సింహళం. డి. విన్ సెంట్ డిసెల్వా, కైలగిరి, సింహళం. యస్. చల్లియన్, డియటాలావా పి. డబ్ల్యు. డి. హెడ్ క్లర్కు, సింహళం. సి. ఎ. డబ్ల్యు. కరుణారత్న, అత్తుకొరళ కొండ ఎస్టేటు, ఎల్పిటియా, సింహళం. మిస్ థియోడోసా దేవదాస్, C/o. రెవరెండు జాన్. వి. దేవదాస్, దిపెర్సనేజ్ రాగాల్లా, హల్ గ్రానోయ, సింహళం. డబ్ల్యు. కాస్వే, 38, హార్డింగ్ రోడ్డు, పాట్నా. మిస్ సి. యస్. ఓస్, 171, సెంట్ ఆంబ్రోరోడ్, బంద్రా, బొంబాయి. యస్. లూర్దుసామిపిళ్లై, ఆర్. సి. సెంట్ యిగ్నటియస్ ఎలిమెంటరీ, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, టూటికోరిన్, శివభాయ్ చతుర్భాయ్ విన్ దేశాయ్ భాయ్ పటేల్, శాంతిపోల్, సాబ్రా, బరోడా సంస్థానం. బి. చంద్రనాయుడు, యం. అండ్ ఎస్. ఎం. రైల్వే స్టేషన్ మాస్టరు, చెలమ, కర్నూలుజిల్లా. యల్. దొఘుర్తి, 2675/5 ఒంటి కొప్పాల్, మైసూరు. హరికంకర్ కె. మెహతా, వైయూ హల్ వాడ, చరర్వాపోస్టు, కతియవార్. యస్. ఆర్. కిర్సర్, భగల్‌కోట, బీజపూర్.

సుఖమైన నిద్ర

శాస్త్రీయంగా కనిపెట్టినది "వెస్టన్" మేలుకొనియున్నవారికిగాని. నిద్రపోతున్నవారికిగాని యిస్తే ఒక్కగంట బాగా నిద్రపడుతుంది. ఒకగంటకంటె ముందుగా మేలుకోవాలంటే "రెక్సన్" వాసన చూపాలి.

"వెస్టన్" ఒక బుడ్డి వెల రూ. 2/-
"రెక్సన్" ,, ,, ,, 2/-

షరా:— ఇది వాడితే గుండె కేమి జబ్బు లేదు. యీవేళే వాడిచూడండి. a.(2-94)

Western Medical Academy,
P. B. 2, Rawalpindi.

బహిష్టు నిలచిపోయిన విచారించవద్దు

కవిరాజవక్రవర్తి ఋతుదాయిని (RITUDAYENEE) 6 గంటలలో పరిచేయును. వెల రు 2/- పోస్టేజీ అణాలు 8/- సంతానసాధనం-టిరుగుటకీ-తాత్కాలికంగా రు 2/- శాశ్వతంగా రు 3/- ఇంగ్లీషులో వాడులువాయుము లిటిమ్ పోస్టేజ్ ఆర్డర్లు పంపుకుంటాం.

KJ. S. K. CHAKRAVERTY,
Beat No. 6, Sirajganj, BENGAL.

బహిష్టు, గర్భము పరిశీలనలో నైనను 4, 5, మాసములలో నిలిచిపోయినను "ఋతు వక్రవర్తిని", గర్భస్రావం రిజిష్టర్డు, నిశ్చితమైనను. వెల రు. 2/- పోస్టేజి 0-8-0. "పర్వతి" గర్భస్రావం రిజిష్టర్డు సంతాన నిరోధము గర్భము కలుగకుండా. ఆరోగ్యమును, పెరవక్రమ ప్రభావమును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తాత్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుము.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A.P.M.)Calcutta
Phone South 308.

ఆకసము
ఆక్రమించి
గెల్వొందుడు!

గవర్నరు
యుద్ధనిధికి

చందా నొసంగి
విమానములను
అధికముగా
చేర్పించుడు!

నన్ను తియ్యండి!



పెట్టె కెమేరా ఉన్నప్పటికిని నీ ఇంటివద్దనున్న కుటుంబంయొక్క స్నాప్‌షాట్సు (ఆకస్మిక ఛాయాచిత్రములు)ను సూపర్ × × ఫిలింతో తీయవచ్చును. ఋతుపవనకాలంలో కొన్నిరోజులు, కొన్ని సాయంసమయములు అనుకూలముగా ఉండును. నీ జీవితంలో ముఖ్యాంశంగా ఉండే మంచి చిత్రాలను తీయుటకు చాల మంచి సమయము. రాబోవు వారం చివరనుండి మొదలుపెట్టు.

యఫ్ 4.5 ఇంకా పెద్ద లెన్సులతోను కెమేరాలు. ప్రత్యేకంగా వెలుతురు లేకుండనే రాత్రులయందు స్నాప్‌షాట్సును తీయవచ్చును
• 100 వాట్ గ్యాస్‌ఫిల్లింపబడిన 3 శిఖ 4 లాంపులకైనను 1/25 సెకండ్లలో యఫ్ 4.5 యింకా పెద్ద లెన్సుతో.
• దీపములో నుండి రకరకాలయిన జిలుగు, నర్తకులు, బాల్కనీలు ప్రదేశాలు, ఈతలు అనుకూలమయిన నీడలు చెరువులు, రెస్టారెంట్లు యఫ్ 4.5 తో లేక ఇంకా పెద్ద లెన్సుతో.

నీకు కావలసినది ఏమి అనిన

సాఫ్‌లైటు ఫ్లాష్ బల్బుతో వున్న టార్చి. సవ్యంగా వచ్చేందులకు వీలుగా ఉండే 1/25 నుండి 1/50 సెకండ్లలో ఎక్కువ తెల్లని వెల్తురు నిచ్చును, ఎక్సపోజరు సవ్యంగా వచ్చేందుటకు వీలుగా ఉండి టార్చియొక్క స్విచ్చి సరిగా పడేందులకు పట్టరును తిరిచి తిరిగి తరువాత నూతనపరియుటకు వీలుగా నున్నప్పుడు అనుకూలమైన బల్బు.

ఒక్కొక్క బల్బు ఖరీదు రు. 1/-
కాని ప్రతిచిత్రం తప్పకుండా వచ్చును.

సూపర్ × × తో నిండిన
ఏ కెమేరా అయినను సరే

KODAK SUPER-XX 32 2¼ x 3¼ in. SUPER-XX KODAK FILM HIGH SPEED FILM

కొడాక్ లిమిటెడ్ (ఇండియాలో స్థాపింపబడినది) బొంబాయి - కలకత్తా - లాహోరు - మద్రాసు.

ఈశ్వరుని
గనోక్వెల్
అన్ని సెగలను తగ్గించును.
24 గంటలలో గుణము.
పత్యం లేదు.
నకలు మందులు చూచి మోసపోకుడు.
"ఈశ్వరుని" మరువకుడు.

రత్నపురుషలేహ్యం
నూరుసంవత్సరములనుండి ప్రసిద్ధి కెక్కినది.
బలము, రక్తము, వీర్యవృద్ధి చేయును.
అన్నిషాపులలో దొరకును.

ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

ముజఫరునగరు జెయిలులో సంఘర్షణ

గాలిపటంఆట నిషేధం

గాంధి సేవాసంఘ నిర్వాహకుల అరెస్టు

(అసోసియేటెడ్ ప్రెస్)

లక్నో, సెప్టెంబరు 30:— ముజఫరునగరు జెయిలులో సెప్టెంబరు 17 వ బందిపోటు దొంగలసంఘటనకును జెయిలు అధికారులకును సంఘర్షణ జరిగెను. అందులో ఆర్గురుగాయాలు చెందబడిరి. ఒక జెయిలు సెంట్రీ గాయములతో మరణించెను.

గాలిపటంఆట నిషేధం

టెలిఫోను, టెలిగ్రాఫు తీగలదగ్గర గాలిపటం యెగురవేయరాదని ప్రభుత్వంవారు కొన్ని నిబంధనల విధించిరి. ఈ నిబంధనలనుల్లంఘించినవారికి 50 రూపాయాలదాకా జరిమానా విధిస్తారని గెజెటు ప్రకటనలో గలదు. లక్నోలో పెద్దవాళ్లు చిన్నవాళ్లు గూడా గాలిపటం యెగరేసుకొంటూ సర్దాగా ఆడుకోటం అలవాటు.

మెడికలుకాలేజి ఉద్యోగుల అరెస్టు

లక్నో కింగు జార్జి మెడికలుకాలేజి ఉద్యోగులిద్దరయిండ్లు సోదాచేసి వారిని పోలీసువారు అరెస్టుచేసిరి. వారి దగ్గర కాలేజి లాబరేటరీనుంచి కొంగెలించిన రసాయనద్రవ్యాలు పట్టుకొనిరి.

డిఫెన్సు రూల్సుకింద శిక్ష

అలహాబాదు, సెప్టెంబరు 30:— ఇక్కడి ఆగస్టునెలలో టెలిఫోనుతీగలు కోసి రోడ్డుకడ్డంగా కట్టిన నేరమునకు యెనిమిదిమందివీద కేసుపెట్టగా ఒకరిని అక్కడి లేడని చేసిన వాదన నమ్మి వదిలేసిరి. మిగిలిన వారికి శిక్షలు జరిమానాలు విధింపబడెను. ఈ జరిమానాలు వసూలయితే పోలీసువారికి బహుమానరూపంగా నూటయేబది రూపాయలు యివ్వవలసినదిగా మేజస్ట్రేటు ఉత్తరువు చేసెను.

సం॥ రాష్ట్రీ కాంగ్రెసు సంఘ కార్యదర్శి అరెస్టు

కాన్పూరు, సెప్టెంబరు 30:— సం॥ రా॥ కాం॥ సంఘ కార్యదర్శి పండిత కేశవదేవ మాళవ్యాగారిని, గజపతి రాయిసాక్సేనాగారిని నేడు ఇండియా డిఫెన్సు రూల్సు కింద అరెస్టుచేసిరి. పోలీసువారు గాలిచోట్ల సోదాచేసిరిగాని ఏమిన్నీ నేరాలకు సంబంధించినవి దొరకలేదు.

బెనారసు, సెప్టెంబరు 30:— కాశీపట్నంలో యిప్పటికి నెల పదిహేను రోజులనుంచి ఏమిన్ని అల్లరులు జరగటం లేదు. నిన్నరాత్రి రెండుచోట్ల టెలిగ్రాఫు తీగలు కోసివేసిరి. పోలీసువారు విచారణ జేయుచున్నారు. ఇంతవరకు అరెస్టులేమియు జరగలేదు.

సింధు:

కరాచీ, సెప్టెంబరు 30:— కరాచీలో ఒకటపాపెట్టెను రగులబెట్టుటకు నిన్న సాయంకాలం కొందరు ప్రయత్నించారు. దానిలో రెండు సీసాలు కనపడ్డాయి.

ఒక విద్యార్థి బులిటినులను పంచిపెడుతూ వుండగా అతనిని అరెస్టుచేశారు. గాంధి మహాత్ముని వర్ధంతిని జరుపవలెనని విద్యార్థులు వీధులలో ప్రచారం చేస్తున్నారు. నగరపంకీర్తన జరిగింది.

కరాచీ స్టాక్ మార్కెటును అక్టోబరు నెలాఖరువరకును తెరువరు.

అసాం:

సాముదాయక జరిమాన

షిల్లాంగు, సెప్టెంబరు 30:— కపసాగరం మ్యునిసిపలు ప్రాంతంవీద 5000 రుపాయలు జరిమానా వేయబడెను.

ఢిల్లీ పత్రికపై సెక్యూరిటీ ఉత్తరువు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:— 'వీర అర్జున్' అనే వారపత్రిక అక్టోబరు 10 లోగా మూడువేల రూపాయల సెక్యూరిటీ కట్టవలె నని ఉత్తరువు చేయబడినది.

మధ్యరాష్ట్రం:

గాంధి సేవాసంఘనిర్వాహకుల అరెస్టు

వార్ధా, సెప్టెంబరు 30:— గాంధి సేవాసంఘం కార్యనిర్వాహక సభ్యులను, సేవాగ్రామ ఆశ్రమంలో ఉండే వారి నొకరిని ఇండియా డిఫెన్సురూల్సు కింద అరెస్టుచేసిరి. డిసెంబరీవీద కలిగిన సాముదాయిక జరిమానాలో సగంపైగా వసూలయ్యెను.

హోషంగాబాదు, సెప్టెంబరు 30:— న్యూ ఇంగ్లీషు హైస్కూలు హెడ్ మాస్టరు గదిలో కొన్ని పుస్తకాలు, రికార్డులు, సామాను తగలబడిపోయెను. గదిలో ఉత్తర స్ప్రిటుబుడ్డి, కొన్ని గుడ్డపేలికలు కనిపించెను.

అహమదాబాదు షోలాపూరులలో బాంబుల ప్రేలుడు

పూనాలో హైస్కూలు భవనం తగులబెట్ట ప్రయత్నం

బొంబాయి వాణిజ్య కళాశాలలో ప్రేలుడు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, సెప్టెంబరు 30:— బొంబాయిలోని పీడెస్టాం వాణిజ్య కళాశాలలో ఇరువురు విద్యార్థుల డెస్కులయందు రెండు చిన్న సెలిలాయిడు పెట్టెలు కనుపడెను. వాటి నుండి ఒక విధమగు వాసన వచ్చుటచే అందు ప్రేలుడు వస్తువులున్న పని సందేశముపై ఆ రెండు పెట్టెలను కళాశాల అధికారులు పోలీసువారి వశమొనర్చిరి. ఈ పెట్టెలను పోలీసువారు పోలీసుస్టేషనుకు తీసికొనిపోయిరి. ట్రేషనులో ఒక పెట్టె ప్రేలెనుగాని ఎవ్వరికి గాయములు తగులలేదు.

బండ్ల దాకపోకల నిరోధము

నేడు పిధోని ట్రాంజంక్షనువద్ద బండ్ల రాకపోకలను ఆపుటకు ప్రయత్నములు జరిగినవి. కొన్ని రాళ్లు వేయబడెను గాని, పోలీసువారు వచ్చి శాంతిని స్థాపించిరి.

అహమదాబాదులో బాంబుల ప్రేలుడు

అహమదాబాదు, సెప్టెంబరు 30:— నేటిదినం రాత్రి దరియాపూరులో ఒక బాంబు ప్రేలెను. ఒకమనిషి బాంబుతో నడుచుచుండగ కాలు జారి అతడు క్రింద పడెను. వెంటనే బాంబు ప్రేలెను. ఆ మనిషి మరణించెను. పోలీసువారు వచ్చిచూడగ మరణించిన వ్యక్తివద్ద ఒక కిస్తోలు దొరికినది.

జమాల్పూరు లంచిషేరిలో మరియొక బాంబుప్రేలుడు జరిగెను. ఒక ఇంటిలో బాంబులు చేయబడుచుండె ననియు, ప్రమాదమువల్ల ఒకబాంబు ప్రేలెననియు తెలుపబడుచున్నది. ఇరువురు మనుష్యులకు బలమగు గాయములు తగిలినవి. ఆ ఇంటిని పోలీసువారు సోదాచేసి అచ్చటనున్న ప్రేలుడు వస్తువులను స్వాధీనపరచుకొనిరి.

తగులబెట్ట ప్రయత్నాలు

నిన్న సాయంకాలం అహమదాబాదులోని పోగాకు ఇన్సుపెక్టరు ఆఫీసుకు తగులబెట్ట ప్రయత్నం జరిగెను. ఎక్కువ నష్టం కలుగుటకు పూర్వమే మంటలు ఆర్పివేయబడెను.

అహమదాబాదు రయిల్వే స్టేషనులో నున్న ఒకసెకండుక్లాసు బండికి నిప్పంటించబడెను. మంటలు చల్లార్చబడెను.

సంకాడిపెరి ప్రాంతమున టెలిఫోను తీగెలను రికేరు చేయుటకై జెల్లిన పనివానిని కొందరు ఎదిరించి వారిపద్దనున్న రికేరు చేయు పనిముట్లను స్వాధీనపరచుకొనిరి.

షోలాపూరులో బాంబుల ప్రేలుడు

షోలాపూరు, సెప్టెంబరు 30:— నిన్నటిదినం మూడుచోట్ల షోలాపూరులో బాంబులు ప్రేలినవి. ఒకచోటమాత్రం ఒకయువకుడు మరణించెననియు ఇతరరెండు చోట్ల ఎవరికి గాయములు తగులలేదనియు తెలియుచున్నది. ఆదివారం సోమవారం జరిగిన బాంబులప్రేలుడు సంబంధించి నేరస్థుల ఆచూకి తెలుపువారికి తగు బహుమానం ఇస్తబడునని షోలాపూరు జిల్లా మేజిస్ట్రేటు గారొక ప్రకటన గావించిరి.

పటములన్నియు ధ్వంసము చేయబడుట

షోలాపూరు జిల్లాలోని కర్మాలనగరం ఉన్నత పాఠశాలలోనికి నిన్న రాత్రి కొందరు ప్రవేశించి గాంధి మహాత్మునిపటము తప్ప పాఠశాలలో నున్న ఇతర పటముల నన్నిటిని ధ్వంసమొనర్చిరి.

పూనాలో పాఠశాల భవనము తగులబెట్ట ప్రయత్నం

పూనా, సెప్టెంబరు 30:— పూనాలోని లామింగటను మునిసిపలు హైస్కూలు భవనమును తగులబెట్టుటకై నిన్న ప్రయత్నం జరిగెను. కాని ఎక్కువ నష్టం కలుగలేదు. సంబంధముపై 5 మంది విద్యార్థులు అరెస్టు చేయబడిరి.

ధార్వారులో పాఠశాలల మూత

ధార్వారు, సెప్టెంబరు 30:— ధార్వారు జిల్లా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘసమావేశంలో జిల్లాలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితుల నవలంబించి అన్ని పాఠశాలలను అక్టోబరు 11 వ తేదీనుండి అక్టోబరు నెలవులకు మూయుటకు తీర్మానింపబడెను. ప్రతిసంవత్సరం అక్టోబరు కడపటి వారం అక్టోబరు నెలవులనిచ్చుట ఆచారమై యుండెను.

కలకత్తాలో ఇండ్లసోదాలు

కోర్టుమీద జాతీయపతాకం

కలకత్తా, సెప్టెంబరు 30:— బెంగాలు అసెంబ్లీ సభ్యులలో జైలులో వున్నవారిని అసెంబ్లీ సభలకు రానిస్తారా అని నేడు అసెంబ్లీ సభలో ఒకసభ్యుడడిగాడు. రానియ్యరని ప్రధానమంత్రి చెప్పెను.

కలకత్తాలో యిళ్లసోదాలు-అరెస్టులు

కలకత్తాలో నాలుగుతావులలో పోలీసువారు నిన్నరాత్రి యిళ్లను సోదాచేశారు. నలుగురిని అరెస్టుచేశారు.

డక్కాలో పికెటింగు

మొన్న డక్కాలో కొందరు యువకులు మ్యునిసిపలు కార్యాలయమువద్ద పికెటింగు చేసినందున వుక్యోసులలో కొందరు లోపలికి వెళ్లజాలక పోయారు.

కోర్టులమీద కాంగ్రెసుపతాకములు

మొన్న మధ్యాహ్నం బంకురాలో మునసబు కోర్టుమీద ఒక యువకుడున్న. జడ్జీ కోర్టుమీద మరికొక యువకుడున్ను యెక్కి వాటిమీద కాంగ్రెసు పతాకములను నిలిపారు.

కాలేజి ప్రొఫెసరుగావున్న స్త్రీని అరెస్టు చేయుట

బారిసాలులో ప్రజమోహన కళాశాలలో ప్రొఫెసరుగావున్న ఒక స్త్రీని పోలీసువారు నిన్న అరెస్టు చేశారు. అందువల్ల కళాశాల విద్యార్థులున్ను అన్ని పాఠశాలల విద్యార్థులున్ను కూడా సమ్మెకట్టారు.

శాంతినికేతనంలో అరెస్టులు

బోల్పూరులో రవీంద్ర మహాకవి శాంతినికేతనంలో వున్నవారిలో ఒకస్త్రీని మరి పెక్కుమందిని నిన్నను అరెస్టు చేశారు.

రైలుస్టేషనును తగలబెట్టుట

బెంగాలులో ఖరిదుపూరుకు 12 మైళ్ళ దూరంలో వున్న వసంతపూరులో నిన్న రాత్రి యెవరో రైలుస్టేషనును తగులబెట్టారు. అది పూరియిల్లు గనక అదిన్నీ దానిలోని రికార్డులున్ను పూర్తిగా తగలబడి పోయాయి. రైల్వే అధికారులు ఖరిదుపూరు జిల్లామేజస్ట్రేటుకు తెలియజేశారు.

కాంగ్రెసువాదులకు శిక్షలు

మదరాసు, సెప్టెంబర్ 30:— ఆక్షేపణీయమైన వాఙ్మయము వంచుకొనియుండిన నేరమునకై శ్రీ ఆర్. కే. రామమూర్తిగారికి చెన్నరాజధాని ప్రధాన మేజిస్ట్రేటు దేశరక్షణనిబంధన 39 (1) (బి) క్రింద 6 నెలల కఠినశిక్ష విధించెను.

తిరువల్లిక్కేణిలో కాంగ్రెసుజెండాతో సెప్టెంబరు 27 తేదీని ఊరేగింపుజరిపి కాంగ్రెసు ఉద్యమాన్ని ప్రజలు అనుసరించాలని ఉద్బోధించినందుకు అరెస్టుచేయబడ్డ శ్రీ యస్. ఆర్. వెంకట్రామయ్యరు గారికి దేశరక్షణ నిబంధన 56 (4) క్రింద మూడు మాసాల కఠినశిక్ష విధింపబడెను.

న్యాయవాది అరెస్టు

ఆర్. వెంకట్రామను అడ్వకేటుగారు ఆదివారం ఉదయం డిఫెన్సురూల్సు ప్రకారం ట్రిప్లికేనులో అరెస్టు చేయబడిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, అక్టోబరు 1:—		12-30 గం.
పవరను 1-కి	(టోకుధర)	43-0-0
పవరను 1-కి	(చిల్లరధర)	43-2-0
పెట్లా బంగారు	(తులం)	57-10-0
గోల్డుమూసా తులము 1-కి		57-2-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	93-8-0
బారు వెండి ,,	(వాయి)	
వెండి తులం	1-కి	0-15-3

పిర్దీలో శ్రీ సాయిబాబా వర్ధంతి యుత్సవం

బొంబాయి, సెప్టెంబరు 29:— బొంబాయి రాజధానిలోని అహమ్మదు నగరు జిల్లా, కోపెర్గాను తాలూకాలోని షిర్దీ గ్రామమందున్న శ్రీ సాయిబాబా సమాధివద్ద 18-10-42 తేదీనుంచి 22-10-42 తేదివరకు శ్రీ సద్గురుసాయిబాబా పుణ్యతిథి ఉత్సవము జరుగును. 20-10-42 తేది ఉదయం శ్రీసాయిబాబా ధరించియుండిన తీర్థపవిత్ర వస్త్రములు ప్రసాదముగా విక్రయింపబడును.

భక్తులు సమర్పింపవలసిన కానుకలను యస్. యస్. భార్కరు, ఆనరరీ సెక్రటరీ, శ్రీసాయిబాబా షిర్దీ సంస్థానకమిటీ, 37, నాంయిరోడ్డు, జాబ్రా (పోస్టు) బొంబాయి రాజధాని అను అడ్రెసుకు పంపవలెను.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY Ltd.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

గత 70 సం॥ముండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు,
ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుము:
యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.

శుభ్రమైనది
రక్షణ ప్రదమైనది
పోడి మికలది
Glaxo
సులభముగా తయారుచేయవచ్చును.
గ్లాక్సో ఉష్ణప్రదేశములలో చిన్నలకు శ్రేయస్కరమైనది.

యజమానులు ఖరీదును హెచ్చింపలేదు



శరీరము, మెదడునకు మంచి ఆరోగ్యముకలుగుటకు అంతర్శుచి మీకు అవసరము. బాధ కల్గించు మలబద్ధకము, పిత్తము, అజీర్ణము మొదలగు దినసంకటములులేనట్టి, శరీరమే ఆరోగ్యమయిన శరీరము.

ఆండ్రూస్ లివర్‌సాల్టును ప్రతిరోజు ఒకస్పూను పుచ్చుకొనుటవలన మీకు అంతర్శుచిని చేకూర్చును. అజీర్ణమునకు ముఖ్యకారణమైన పదార్థమును పరిహరించును. కాలేయమును బలపర్చును. పైత్యము పోగొట్టును. మలబద్ధకమును పుట్టించు కల్మషములతో కెమ్మరిగానును, నిశ్శేషముగానును, సుఖవిరేచనము కల్గజేయును. అంతేగాక ఆండ్రూసు రక్తమును పరిశుద్ధపర్చి, శరీరమునందంతటా హాయిని, శక్తిని చేకూర్చును. దీనిని వాడుట సులభము, అలవాటుకాదు.

అంతర్శుచికి ప్రతిదినము వాడుము

99 ఆండ్రూస్ లివర్ సాల్టు

ANDREWS LIVER SALT

ఆరోగ్యకర పానీయము, విరేచనకారియైన టానిక్

శుభ్రపర్చును—సులవచేయును—హాయి గొల్పును—శక్తి నిచ్చును.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.